వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 292 — బుధవారం — హైదరాబాదు బుధవారం 23-1-91 — పుటలు: 4 వెల: 1-00 పైసలు

Thought for the day
There is something that is much more scarce, something finer far, something rarer than ability. It is the ability to recognise ability.
Hubbard
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road, Madras - 600 086. Phone : 473030
Few are those who do not recognise our ability.

సౌదీపై మళ్లీ స్కడ్ దాడి

దుబాయ్, జనవరి 22: సౌదీ అరేబియా మీద ఇరాక్ ప్రయోగిస్తున్న స్కడ్ క్షిపణులను అమెరికా ధ్వంసంచేస్తున్నది. సౌదీ అరేబియాలోని రియాద్, దహ్రాన్‌పై ఇరాక్ 6 స్కడ్ క్షిపణుల్ని ప్రయోగించింది. అమెరికా రాకెట్లు స్కడ్ క్షిపణుల్ని ఎక్కడికక్కడ ధ్వంసం చేస్తున్నాయి.

రియాద్‌లోని రీజుల్లోనూ, దహ్రాన్‌లోని ఇంటర్నేషనల్ హోటల్ సమీపంలోను 2 క్షిపణుల్ని అమెరికా రాకెట్లు ధ్వంసం చేశాయి.

భూమినుండి మంటలు చిమ్ముతూ ఒక క్షిపణి లేవడం, అనంతరం మరో క్షిపణి గాలిలో ఢీకొనడం, రెండు భయంకర విస్ఫోటనాలు చిన్నట్లు 'నేషనల్ పబ్లిక్ రేడియో బిస్టర్ల్' రేలారాడాంగ్ చెప్పారు. ఆమె హోటల్ 11వ అంతస్తునుండి ఎక్కి దీనిని చూశారు.

ఈ హోటల్ సౌదీ రక్షణ మంత్రిత్వశాఖ భవనానికి దగ్గరగా ఉంది. ఇదిలావుండగా దహ్రాన్ పట్టణంలో మరో 'అలర్ట్' ప్రకటించారు.

సోమవారంరాత్రి ఇరాక్ సౌదీ అరేబియాపైకి 'స్కడ్' క్షిపణులను ప్రయోగించినప్పుడు అవి వెళ్లేమార్గంలోవున్న బహ్రెయిన్ సైనికులు ప్రయోగించారు. వీటి శిథిలాల్లో అర్థించిన 'పేట్రియట్' మిసైల్లు ఒకసంలోనే కొట్టివేశాయని అమెరికా అధికారులు చెప్పారు.

ఒక 'స్కడ్' మిసైల్ దహ్రాన్ జిల్లాల్లో పడింది.

దహ్రాన్‌పై 'స్కడ్' మిసైల్లిలదాడి జరుగడం యిది రెండవసారి.

నకిలీ లాంచర్లు

'స్కడ్' క్షిపణుల ప్రయోగసంబంధ శకలాలను ధ్వంసం చేసేందుకు బహుళజాతీయ విమానాలు దాడులు జరుపుతుండగా వాటి నుండి దెబ్బతప్పించుకోవడానికి ఇరాక్ "నకిలీ లాంచర్ల"ను బయటకు తీస్తున్నదని వాషింగ్టన్ పోస్ట్ నెంట్ జనరల్ థామస్‌కెల్లీ చెప్పారు.

ఈ 'నకిలీ ప్రయోగశకటాలు' (లాంచర్లు) నిజానికి కార్డుబోర్డు, ప్లయ్‌వుడ్‌తో చేసినట్టివని, 'నిజమైనవికాదని బ్రిటిష్ మిలిటరీ అధికారి ఒకరు చెప్పారు.

ఇరాక్ గగనతలంపై బహుళపక్షాలు ఆధిక్యత సాధించినందున ఇరాక్ ఎక్కువగా ఎదురించలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి డిక్ చెనీ ఒక టి.వి. ఇంటర్వ్యూలో చెప్పారు. కువైట్‌లో సద్దాం దళాలపై దాడి ఇప్పుడే మొదలైందని ఆయన వివరించారు.

బహుళపక్షదళాలు ఇప్పటి వరకు 16 విమానాలు పొగొట్టుకున్నాయి. అయితే 160 శత్రువిమానాలు పడగొట్టినట్లు ఇరాక్ చెప్పుకోంది. దాడులకు గురి అవుతున్న కేంద్రాలకు మానవకవచాలుగా బందీలుగా ఉన్న పైలట్లను ఉపయోగించగలనంటూ ఇరాక్ చేసిన ప్రకటనపై పాశ్చాత్యదేశాల రాజధానులలో గందరగోళం నెలకొంది.

దీనిపై అమెరికా స్పందన తెలియచేయగా బందీలను బాగానే చూసుకొంటామని అమెరికాలో ఇరాక్ రాయబారి హామీ ఇచ్చారు. ఇదిలావుండగా శాంతికోసం వివిధ స్థాయిలలో జరుగుతున్న యత్నాలు ఏమాత్రం సఫలం కాలేదు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి, అనేక ప్రతిపాదనలు పంపినట్లు భద్రతామండలి అధ్యక్షుడు బాగ్‌చెని చెప్పారు.

టర్కీకి శరణార్థులు

అంకారా: గల్ఫ్ యుద్ధం కారణంగా టర్కీకి ఇరాకీ శరణార్థుల వెడద ఎక్కువవుతోంది. టర్కీ అంతరంగిక మంత్రి అబ్దుల్ ఖాదిర్ అల్స్ ఈ విషయం చెప్పారు. ఇప్పటివరకు 300 మంది ఇరాక్‌నుండి టర్కీకి పారిపోయివచ్చినట్లు ఆయన చెప్పారు. సరిహద్దు వెంబడి మరో 50,000 మంది టర్కీలో ప్రవేశించే అవకాశంకోసం ఎదురుచూస్తున్నట్లు ఇంతకుముందు సమాచారం అందింది.

బాగ్దాద్ టెలివిజన్‌తో సద్దాం యుద్ధఖైదీలు. యుద్ధఖైదీలను రక్షణకవచంగా సద్దాం వాడుకోవడాన్ని విమర్శిస్తున్న జార్జిబుష్, జాన్ మేజర్, జేమ్స్‌బెకర్ (టి.వి.ఫోటో)

నేలమాళిగలో సద్దాంభద్రం

హేంబర్గ్, జనవరి 22: ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ బాగ్దాద్‌లోని అధ్యక్షభవనం కింద కట్టబడిన మరో భవనంలో దాక్కొన్నాడని జర్మన్ వార్తాసంస్థ తెలిపింది. ఈ భవనం అతివైభవోపేతంగా జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో కట్టబడినదేకాక భవనం చుట్టూ అణ్వాయుధ రక్షక కవచంకూడా ఏర్పాటు చేయబడినట్లు వార్తాసంస్థ పేర్కొంది. "బాగ్దాద్ భవంతులు అగ్నిగోళాలతో వేలిపోతున్నాయి. నగరమంతా బాంబుల, రాకెట్ల దాడులతో ప్రతిధ్వనిస్తోంది. ప్రేలుళ్ల దట్టమైన వేడిగాలులు నగర వీధులగుండా వ్యాపిస్తున్నాయి. కాని హుస్సేన్‌కు మాత్రం ఇవేవీ చూడ దంకేదు. కనీసం దానిగురించి పట్టించుకోవడంకూడా లేదు. అణుబాంబులనుంచి రక్షణ కల్పించే బంకర్‌తో హాయిగా తలదాచుకున్నాడు" అని వార్తా సంస్థ పేర్కొంది. అధ్యక్ష భవనం నుంచి ఈ భవనంలోకి నేరుగా ద్వారం ఉందని పత్రిక వివరించింది.

కొన్ని పాశ్చాత్య వార్తా సంస్థలు కూడా ఈ రహస్య భవనం గురించి చెప్పాయికాని వివరాలు మాత్రం తెలుపలేదు. ఈ వివరాలన్నింటిని ఎలా సేకరించారో మాత్రం జర్మన్ వార్తా సంస్థ తెలుపలేదు.

మ్యూనిచ్, ఇతర ప్రాంతాలలో ఉన్న జర్మనీ వార్తా సంస్థలు ఈ భవనాన్ని కనుగొన్నట్లు ఆ వార్తా సంస్థ తెలిపింది.

25 మంది ఒక సంవత్సరానికైనా ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆహార పదార్థాలు, వైద్య సదుపాయాలు ఈ భవనంలో ఉన్నాయని పత్రిక పేర్కొంది. 100 మిలియన్ డాలర్లకు పైగా ఖరీదుచేసే ఈ భవనం జామియా బజారులో జర్మనీ రాయబార కార్యాలయం సమీపంలో, ట్రిగ్రిస్ నది దగ్గర ఉందని వార్తా సంస్థ తెలిపింది. అధ్యక్ష భవనం మీద అమెరికా బాంబుదాడి జరిపిన సంగతి తెలిసిందే. అయితే సరిగా ఆ భవనం కింద ఉన్న రహస్య భవనానికి ఎటువంటి ముప్పుకలగలేదు.

జర్మన్ పరికరాల నాణ్యత, పనితనాన్ని ఉపయోగించి సద్దాంను రక్షించగలిగాయని వార్తా సంస్థ వెల్లడించింది.

గోడలు, పైకప్పు రెండు మీటర్ల మందంతో ప్రత్యేక కాంక్రీట్‌తో నిర్మించబడినట్లుకూడా అది తెలిపింది. అంతేకాక భవనం తలుపులు 30 సెంటీమీటర్ల మందంతో ప్రత్యేకంగా తయారుచేశారని మొత్తం ఈ భవనం 1,800 చదరపు మీటర్లు ఉందని వార్తా సంస్థ వివరించింది.

ఈభవనం అణ్వాయుధాలనుంచి రక్షించడమేకాక 300డిగ్రీల సెల్సియస్ వరకు వేడిని తట్టుకుని నిలబడగలదు. బయట నుంచి నాళీనీరు వరిశుభ్రంగా లోపలికి [illegible] కాగల సౌకర్యంకూడా ఈ భవంతికి ఉంది. స్విమ్మింగ్ పూల్, బెడ్‌రూమ్, కిచెన్‌లతోసహా అన్ని సౌకర్యాలు ఆ భవంతికి కల్పించారని, జనరల్స్‌తో సమావేశమయేందుకు ఒక ప్రత్యేకగదికూడా ఆభవంతిలో అమర్చబడి ఉందని వార్తా సంస్థ పేర్కొంది.

'జిహాద్'కుముస్లింజనం సై!

లిస్బన్, జనవరి 22: ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌తో భుజం భుజం కలిపి పోరు సల్పడానికి 25 లక్షల మంది ముస్లింలు సమాయత్తమవుతున్నారు. జోర్డాన్, ట్యునీషియా, అల్జీరియాలలో ఇస్లామిక్ ఉద్యమాల నాయకులు ఈ విషయం వెల్లడించారు. 'పవిత్రయుద్ధం' జరపవలసిందిగా సద్దాం ఇచ్చిన పిలుపుకు మొరాక్, ఈజిప్టుల నుండి కూడా మంచి ప్రతిస్పందనే లభించింది. యుద్ధంలో భాగస్వాములు కావడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు దానికి అనుమతించడంలేదని అక్కడ ముస్లింలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

దీనినిబట్టి చూస్తే కువైట్ నుండి ఇరాక్‌ను పారద్రోలడానికి బహుళపక్షదళాలు చేపట్టిన సైనిక చర్యను 'ముస్లిం దేశాలపై పాశ్చాత్యుల దాడి'గా వక్రీకరించివేయడంలో సద్దాం సఫలమైనట్టు భావించవచ్చు. 13 లక్షల మంది 'ఇస్లామిక్ ఫైటర్ల'కు సంసిద్ధంచేసినట్లు అల్జీరియా రాజకీయపక్షం 'ఇస్లామిక్ సాల్వేషన్ ఫ్రంట్' ప్రకటించింది. ఐదు లక్షల మంది 'ఇస్లామిక్ ఫైటర్లు పోరుకు సిద్ధంగా ఉన్నారు'ని మొరాక్‌కు చెందిన ఐదు తిరుగుబాటు బృందాలు పేర్కొన్నాయి. అయితే వీరిని యుద్ధభూమికి తరలించడం సమస్యగా ఉందని వివరించారు.

ఈజిప్ట్‌లో కూడా 10 లక్షల మంది సద్దాంతో కలసి యుద్ధభూమిలో నడవడానికి సంసిద్ధత వ్యక్తపరిచారు. అయితే 'మోసగాడైన హుస్సేన్ మరోవైపు బహుళపక్ష దళాలతో కుమ్మక్కై 'జిహాద్' అణచివేస్తున్నట్లు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యునీషియాలో సద్దాం పిలుపుకు అనుకూల ప్రతిస్పందన అదించినప్పటికీ జెన్ అలీ ప్రభుత్వం కొన్నాతీర్పులో వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు.

పాలస్తీనావర్గమైన ఇస్లామిక్ జిహాద్ 'పవిత్రయుద్ధం' ప్రకటించింది. ఇరాక్ వ్యతిరేక కూటమిగా ఏర్పడిన 28 దేశాల కూటమి ప్రయోజనాలు నాశనం చేయడమే తమ లక్ష్యంగా పేర్కొంది.

ఇరాక్‌తో కలిసిపోరుబాటన నడవడానికి 3 లక్షల మంది సిద్ధంగా ఉన్నట్లు మలేషియా ప్రతిపక్షం 'మోస్లెంపార్టీ' వెల్లడించింది.

ముసాయంకు కాంగ్రెస్ అండ

న్యూఢిల్లీ, జనవరి 22: ఉత్తరప్రదేశ్‌లో శ్రీ ములాయంసింగ్ యాదవ్ ప్రభుత్వానికి మద్దతు కొనసాగించాలని కాంగ్రెస్ (ఐ) నిర్ణయించింది. పార్టీ సీనియర్ నాయకులతో సంప్రదించిన తరువాత కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఈమేరకు ఒక ప్రకటన చేశారు.

గల్ఫ్‌యుద్ధ ప్రభావంవల్ల దేశంలోని మొత్తం రాజకీయ పరిస్థితిలో సంభవిస్తున్న పరిణామాల దృష్ట్యా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శ్రీ ములాయంసింగ్‌యాదవ్ పక్షపాత ధోరణితోకాక అన్ని పక్షాలనుంచి సూచనల, సంప్రదింపులతో ప్రభుత్వాన్ని నడపగలరని భావిస్తున్న దృష్ట్యా కాంగ్రెస్(ఐ) ఆయనకు మద్దతును కొనసాగించడానికే సంకల్పించిందని పార్టీవర్గాలు పేర్కొన్నాయి.

ఉత్తరప్రదేశ్ రాజకీయ పరిస్థితిపై శ్రీ గాంధీతో సమీక్షించిన అనంతరం శ్రీ నారాయణదత్ తివారీ లక్నోకు బయలుదేరి వెళ్లారు.

"ఎడారి తుఫాన్ ధాడి"సంక్షోభంలో గల్ఫ్ కల్లోలజలాల్లో పీకలవరకూ మునిగిన బుష్

రష్యాకు ఇ.సి. సహాయంరద్దు?

స్ట్రాస్‌బర్గ్(ఫ్రాన్స్), జనవరి 22: రిపబ్లిక్‌లపై సోవియట్‌యూనియన్ దాడులు జరపడాన్ని యూరోపియన్ కమ్యూనిటీ తీవ్రంగా నిరసించింది. రష్యాకు 500 మిలియన్‌డాలర్ల మేరకు సాంకేతికసహాయాన్ని అందించాలని గత నెలలో తీసుకున్న నిర్ణయాన్ని రద్దుచేయాలని కూడా యూరోపియన్ కమ్యూనిటీ (ఇ.సి.) నిర్ణయించింది. ఈ విషయాన్ని పరిశీలించేందుకు 12దేశాల ప్రతినిధులు మంగళవారం లగ్జెంబర్గ్‌లో సమావేశమవుతున్నారని యూరోపియన్ కమ్యూనిటీ అధికారులు చెప్పారు. లగ్జెంబర్గ్ విదేశాంగమంత్రి జెన్‌కూస్ పూస్ యూరోపియన్ పార్లమెంట్‌లో ఒక ప్రకటనచేస్తూ "సోవియట్‌యూనియన్‌లోని ప్రజాస్వామిక నాయకులకు, బాల్టిక్ ప్రజలకు మేము మద్దతునిస్తాం" అని ప్రకటించారు.

రష్యాకు యూరోపియన్ కమ్యూనిటీ సాంకేతిక సహాయాన్ని అమలుపరచే విషయమై చర్చించేందుకు, ఆర్థిక, రాజకీయసహకారంపై ఒక ఒప్పందం కుదుర్చుకునేందుకు బ్రస్సెల్స్‌లో గురు, శుక్రవారాలలో సమావేశమవ్వాలని యూరోపియన్ కమ్యూనిటీ, రష్యా అధికారులు సంకల్పించారు. అయితే రిపబ్లిక్ దేశాలపై రష్యా వైఖరి స్పష్టమయ్యేవరకు ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు యూరోపియన్ కమ్యూనిటీ విదేశాంగ మంత్రి ఫ్రాన్స్ అంద్రీసన్ చెప్పారు.

బాల్టిక్ రిపబ్లిక్‌లలో ఆర్థిక, రాజకీయ సంస్కరణలకోసం రష్యా అధికారులు చేసే ప్రయత్నాలపైనే సహకారం, సత్సంబంధాలు ఆధారపడి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

లిథువానియా, లాట్వియాలపై రష్యా దాడిచేయడంతో పరిస్థితి మరింత విషమించిందని ఆయన అన్నారు.

ఢిల్లీలో పేలుళ్లు

న్యూఢిల్లీ, జనవరి 22: వాహనాలు నిలిపే ప్రదేశాల్లో రెండు చోట్ల బాంబులు ప్రేలి 48 మంది గాయపడ్డారు. ఈ సంఘటనలు మంగళవారం మధ్యాహ్నం జరిగాయి.

పోలీసు ప్రధానకార్యాలయం వద్ద తీస్‌హజారీ లోయర్ కోర్టు ప్రాంతంలోనూ ఈ బాంబుప్రేలుళ్లు సంభవించాయి. పోలీసు ప్రధానకార్యాలయం వద్ద ఒక వాహనంలో బాంబు ఉంచుతున్న వ్యక్తిని పోలీసులు రెడ్‌హాండెడ్‌గా పట్టుకొన్నారు. అయితే బాంబు అక్కడ పెడుతుండగానే పేలిపోవడంతో అతడి చేతికి గాయాలయ్యాయి.

మధ్యాహ్నం ఒంటిగంటా నలభైఅరు నిముషాలకు ఈ రెండు బాంబులు ఒకేసారి ప్రేలాయి. రిపబ్లిక్‌దినోత్సవాలు కేవలం నాల్గురోజులు ఉండగా సంభవించిన ఈ బాంబు ప్రేలుళ్లలో పంజాబ్ ఉగ్రవాదుల హస్తముందని అనుమానిస్తున్నారు.

సరుకులకేప్రాధాన్యత

న్యూఢిల్లీ, జనవరి 22: గల్ఫ్‌యుద్ధం కారణంగా ఏర్పడిన సమస్యలని ఎదుర్కొనడానికి రైల్వేశాఖ అత్యవసర ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రణాళికలో సరుకుల రవాణాకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్లు రైల్వేశాఖమంత్రి శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా తెలిపారు.

ప్రజలకు అంత ముఖ్యం కాని 41 రైళ్ళ రద్దు కూడా ఈ అత్యవసర ప్రణాళికలో భాగమేనని ఆయన తెలిపారు.

గల్ఫ్‌యుద్ధం కొనసాగినంతకాలమూ సరుకుల రవాణా వాటి ప్రాధాన్యతను బట్టి వరుసగా పంపిస్తామని శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

వారం-వర్జ్యం

బుధవారం 23-1-1991

సూర్యోదయం : ప. 8.34, అస్తమయం : రా. 2.46, వర్జ్యం : రా. 10.54 మొదలు 12.27 వరకు.

మా వెంపుడు జంతువులయ్యా బాబూ! నన్ను చూసి పారిపోతున్నాయి....!?

సద్దాంపాదిలో పెర్రరిజం!

గల్ఫ్ యుద్ధంలో 'పెర్రరిజాన్ని' ఒక ముఖ్య ఆయుధంగా వాడుకోడానికి ఇరాక్ పథకం వేసినట్లు పాశ్చాత్య దౌత్యవర్గాలు వెల్లడించాయి.

తన పోరాటాన్ని ప్రపంచవ్యాప్తం చేయగలనని ఇరాక్ అధ్యక్షుడు సద్దామ్‌హుస్సేన్ ఇంతకుముందే బెదిరించి వున్నారు. ప్రత్యేకంగా అమెరికా పైనా, ఆ తరువాత బ్రిటన్‌పైనా, అమెరికాతో చేతులు కలిపిన ఇతర దేశాలపైనా పెర్రరిస్టు దాడులతో దాడులు చేయించగలనని సద్దామ్ ఈ విధంగా పరోక్షంగా హెచ్చరిస్తున్నారని దౌత్యవర్గాలు భాష్యం చెబుతున్నాయి. అబూనిదాల్ ముఠావంటి పెర్రరిస్టు ముఠాలసంఖ్యను ఇరాక్ పెంచగలదని ఈ వర్గాలు భావిస్తున్నాయి. దీనికితోడు అరబ్‌దేశాలలో అమెరికా వ్యతిరేకత చాలా మంది నీరులా విస్తరిస్తూవుండడంతో 'ఫ్రీలాన్స్' పెర్రరిస్టు ముఠాలు మరిన్ని తలఎత్తే ప్రమాదం వుందని అంటున్నారు. యుద్ధంలో కలిగే జనష్టంతో పోల్చిచూసినట్లయితే పెర్రరిస్టు ముఠాల దాడుల్లో మరణించేవారి సంఖ్య చాలా తక్కువే. అయినప్పటికి ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడంలో, మానసికంగా కృంగదీయడంలో పెర్రరిస్టు చర్యలు ఎక్కువ ప్రభావాన్ని కలుగజేస్తాయని అందరూ అంగీకరిస్తున్నారు. ఈ భయంతోనే పాశ్చాత్యదేశాలలోను, ఇతర త్రాను భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.

ప్రాగోళికంగా అమెరికా పశ్చిమాసియాకు దూరంగా వుండడంచేత అమెరికన్ భూభాగంలో పెర్రరిస్టు సంఘటనలు మిగతా దేశాలతో పోల్చి చూసినట్లయితే చాలాతక్కువే అని చెప్పాలి. అయితే పెర్రరిస్టు ముఠాల బెదిరింపులు మాత్రం రోజు, రోజుకు ఎక్కువవుతున్నాయి. పెర్రరిస్టులుగా చెప్పబడుతున్న వ్యక్తులనుండే ఈ బెదిరింపులు వస్తున్నాయి. వీరంతా తాము "స్వతంత్ర కార్యసాధనలో సేవకులమని" నమ్ముతున్నారట!

గల్ఫ్‌యుద్ధంవల్ల పెర్రరిస్టులదాడులు జరిగే అవకాశం వుందని అమెరికన్లలో 80 శాతం మంది మహిళలు, 60 శాతం మంది పురుషులు భయపడుతున్నారని ఇటీవల ఒక సర్వేలో తేలింది.

అమెరికాలో ప్రభుత్వ భవనాలవద్ద, చారిత్రిక కట్టడాలవద్ద, పెద్ద వాణిజ్య, పారిశ్రామిక సంస్థలవద్ద భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. జనరల్ మోటార్స్‌వంటి భారీ సంస్థల్లో ఉద్యోగులు గుర్తింపు కార్డులను వెంట తీసుకుని వెళ్ళవలసి వస్తోంది.

దేశంలోని 114 అణురియాక్టర్ల దగ్గర కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. దేశంలోకి కువైట్, ఇరాక్ పాస్‌పోర్ట్‌లతో వచ్చేవారిని కూలంకషంగా తనిఖీ చేస్తున్నారు. వారి వేలిముద్రలను తీసుకుంటున్నారు.

అయితే పెర్రరిస్టుల ప్రమాదం ఇతర దేశాలలో వున్న అమెరికన్లకు ఎక్కువగా వుంటుందని భావిస్తున్నారు. జర్మనీలో అమెరికన్ స్థావరాలకు అమెరికన్ సంస్థలకు గట్టి కాపలా పెట్టారు. పాఠశాలలకు వెళ్ళే అమెరికన్ పిల్లలకు బాంబు దాడులనుండి ఎలా రక్షించుకోవాలో శిక్షణ ఇస్తున్నారు.

బెల్ గ్రేడ్‌కుశుక్లా

న్యూఢిల్లీ, జనవరి 22: విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వి.సి. శుక్లా మంగళవారం ఉదయం బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన అక్కడ అలీనదేశాల బృందం సమావేశంలో పాల్గొని గల్ఫ్‌యుద్ధాన్ని ఆపేందుకు సాధ్యమయ్యే పరిస్థితుల గురించి చర్చిస్తారు. భారతదేశంతోపాటు, అల్జీరియా, యుగోస్లావియా విదేశాంగ మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఐ.పి. ఖోస్లా కూడా శ్రీ శుక్లా వెంట వెళ్లారు. తిరుగు మార్గంలో మీదుగా బెల్‌గ్రేడ్ చేరుకుంటారు. గల్ఫ్‌యుద్ధం విషయమై అల్జీరియా, జోర్డాన్, జింబాబ్వే దేశాల నాయకులతో చర్చించేందుకు విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దిగ్విజయ్‌సింగ్‌ను పంపించాలని కూడా ప్రధాని శ్రీ చంద్రశేఖర్ నిర్ణయించారు.

కూలిపోయిన మరో స్కడ్‌క్షిపణి

మనామా, జనవరి22: ఇరాక్‌కు చెందిన మరో స్కడ్ క్షిపణి సముద్రంలో కూలిపోయినట్లు బహ్రెయిన్ అధికారులు తెలిపారు. దుబాయ్‌కి సమీపంలోని సముద్రంలో ఇది కూలిపోయింది.

స్కడ్ పేలినా భారతీయులుక్షేమం

న్యూఢిల్లీ, జనవరి 22: రియాద్‌లోని భారతరాయబార కార్యాలయంపైబంది నివాసభవన సముదాయంలో స్కడ్ క్షిపణి పేలిపోయింది. ఈఘటనలో నివశిస్తున్న 26 కుటుంబాలవారు ఈ ప్రమాదంలో [illegible] తృటిలో తప్పించుకోగలిగారు.

భవనం కిటికీలు, తలుపు[illegible] పేలిపోయాయి. ఎవరూ గాయపడ[illegible] కూడా జరగలేదని విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. రియాద్‌లోని భారతీయుల క్షేమసమాచారాల్ని విదేశాంగశాఖ అనుక్షణం తెలుసుకుంటోందని ఆ ప్రతినిధి తెలిపారు.

విద్యను నేర్పించు
జ్ఞాననేత్రము తెరిపించు

వీక్లీ సీరియల్ 30



స్వార్థం-ద్వేషం-రాక్షసత్వం నిండిన వ్యవస్థ నుదుటిమీద ఓ వరుణుడు చేసిన నెత్తుటి సంతకం-

నవలానయాగరా
చెల్లాసుబ్రహ్మణ్యం
ఇచ్చిన అరుణారుణ అక్షరరూపం

(గత సంచిక తరువాయి)

కాండిల్ వెలిగించి టేబుల్‌మీద పెడుతున్న వరుణ్ - ఆశ్చర్యపోయాడు.

ఇంతరాత్రివేళ తనదగ్గర కొచ్చేవారెవరు - ఆలోచిస్తూనే తలుపుతీశాడు.

కాండిల్ వెలుగులో నిలబడ్డ తులసిని చూసి క్షణం నివ్వెరపోయి అప్రమత్తంగా అన్నాడు.

"తులసీ".

అంతే-

విసురుగా లోపలికొచ్చి-తలుపుమూసి బోల్ట్ పెట్టింది తులసి- రమణకుమారి భృకుటి ముడి పడింది-

ఆ గది దగ్గరకెళ్లి వాళ్ల మాటలు వినాలని అడుగేయబోతుండగా "రవణా-రవణా" తల్లి పిలుపు విని - నిస్సహాయంగా లోపలికెళ్లింది రవణకుమారి.

"ఏవిటమ్మా-ఏం జరిగింది?" ఆశ్చర్యంగా అడిగాడు వరుణ్.

"నన్ను - నన్ను క్షమించన్నయ్యా" అతని పాదాలమీద పడబోతున్న ఆమెను పట్టుకుని-నవ్వుతూ అన్నాడు.

"ఏం తప్పు చేశావని తులసీ-నీ పరిస్థితుల్లో ఉన్న ఏ ఆడపిల్లయినా అలాగే ప్రవర్తిస్తుందమ్మా బాధపడకు."

"వాడు-దట్ బాస్టర్డ్ గోపాల్‌వర్మ-ఉదయం కాలేజ్ కొచ్చి - నన్ను పిలిచి - నువ్వు చూసింది - ఒక్క విషయం రేపు కోర్టులో బయటపెట్టినా నువ్వు - నీ నాన్న ఇద్దరూ ఈ లోకంలో ఉండరు - సుమతిని చంపినట్టుకాదు - మీ ఇద్దర్ని యాసిడ్ పోసి కాల్చేస్తాను - మెడికోవికదా-యాసిడ్ ప్రభావం ఏవిటో నీకు బాగా తెలుసు-బికేర్-అని హెచ్చరించి వెళ్లిపోయాడు. నా ప్రాణంగూర్చి కాదు నేనాలోచించింది-నాన్నగూర్చి-మొదట్నుంచీ మన ప్రయత్నాన్ని ఆయన నిరోధించటంలో వాస్తవం ఏవిటో అప్పుడు తెలిసింది నాకు - ఇప్పటికే జీవితంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్న నాన్న యాసిడ్‌తో కాలి బూడిదయ్యే సన్నివేశాన్ని ఊహించుకున్న నేను సాక్ష్యం చెప్పే ధైర్యం చేయలేకపోయాను - అయినా-తెగించి చెబుదామనుకున్నాను-కోర్టులో లోనెక్కేంతవరకూ ఏ విషయమూ నిర్ణయించుకోలేక చివరకావిధంగా చెప్పాను-"

కన్నీరు ధారాపాతంగా స్రవిస్తుంటే-ఆవేశంతో చెబుతున్న ఆమెను చూసి సానుభూతిగా నవ్వి-

"పిచ్చిపిల్ల - ఆ విషయం నేనూహించానమ్మా-అది చెప్పటానికింత రాత్రివేళ వచ్చావా?" అన్నాడు.

"అందుకోసం రాలేదన్నయ్యా-" స్థిరంగా అతని కళ్ళలోకి చూస్తూ అంది.

"మరి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"రేపు కోర్టులో గోపాల్‌వర్మ బెదిరింపు విషయం కూడా చెప్పి - జరిగిందంతా వివరంగా చెప్పాలని నిర్ణయించుకున్నాను"

బలంగా వీచిన గాలికి-

టేబుల్ మీదున్న కాండిల్ ఆరిపోయింది-క్షణం అంతా చీకటి-

"తు...ల...సీ..." ఆశ్చర్యంతో వరుణ్ స్వరం ఆ చీకట్లో కలిసిపోయింది. టేబుల్‌మీదున్న అగ్గిపెట్టెతో కాండిల్ వెలిగించింది తులసి-

ఆ వెలుగులో-

ఆమె ముఖంలో కనిపిస్తున్న పట్టుదల-దీక్ష-గమనించాడతను-గాలికి అల్లల్లాడుతున్న కాండిల్‌కు రెండు చేతులూ అడ్డుపెట్టి-"అవునన్నయ్యా-ఈ చిత్రవధ-ఆత్మక్షోభ నేను భరించలేను- అనుక్షణం సుమతి గుర్తొచ్చి నన్ను నిలదీస్తున్నట్లనిపిస్తోంది-ఒక్క గోపాల్‌వర్మకు భయపడి మనం అసమర్థులుగా ఉండిపోతే-ఇలాంటి గోపాల్‌వర్మలు రేపు-ఎందరో సుమతుల జీవితాల్ని బూడిద చేయటానికి సిద్ధపడతారు-చట్టం-న్యాయం-కంటే గోపాల్‌వర్మ బలవంతుడనీ నేననుకోను- ఏమంటావ్?" అంది.

వరుణ్ ఓ అద్భుతాన్ని చూస్తున్నట్టు చూస్తున్నాడామెను-ఆనందంతో అతని కళ్లుమెరిసి-ఆప్యాయతతో చెమ్మగిల్లి-నెమ్మదిగా వచ్చి ఆమె రెండు భుజాలు పట్టుకుని అన్నాడు.

"అలాగేనమ్మా-తప్పకుండా అలాగే చేద్దాం-బెదిరింపువల్ల అలా చెప్పాననీ- అసలు నిజం చెబుతానని నువ్వు కోరితే-న్యాయశాస్త్రం మనకా అవకాశం ఇస్తుంది-రేపు ఆదివారం - ఎల్లుండి జడ్జిమెంట్ చెప్పొచ్చు-అంచేత- ఎల్లుండి కోర్టులో జరిగిందంతా చెప్పు" అన్నాడు.

తృప్తిగా నవ్వింది తులసి-

మనస్ఫూర్తిగా నవ్వింది-

సుమతి హత్యానంతరం ఆమె ఆనందంగా నవ్విన తొలినవ్వది!

"రేపు సింధూరి దగ్గరకెళ్లి విషయం చెబుదాం-మనకు ఆమె వరంగా చేయాల్సిన సహాయం చేస్తుంది-" అన్నాడు.

"అలాగే-" అంది తులసి నవ్వుతూ-

సరిగ్గా అప్పుడే కరెంటొచ్చి - ఆ గదంతా వెలుగు నిండింది-

"ఇక వెళ్తానన్నయ్యా" అంది తులసి-

"అలాగేనమ్మా-కానీ ఒక్క విషయం ఈ సంగతి ఇంకెవరితోనూ చెప్పకు- నాన్నగారికి ముఖ్యంగా-" అన్నాడు.

"ఎలా చెబుతాను-" అంది తలుపుతీస్తూ-

"గుడ్‌నైట్-" అన్నాడు వరుణ్-

"గుడ్‌నైట్" అంటూ బయటకొచ్చి-తన ఇంటివేపు వెళ్తున్న ఆమెను-రమణకుమారి చూస్తుందన్న విషయం తెలీదు!

. ** ** **

మరుసటి రోజు -

సరిగ్గా సాయంత్రం ఆరుగంటలకు

జూబ్లీ హిల్స్‌లో సింధూరి ఇంటిముందు ఆటో దిగారు తులసి, వరుణ్- లోపలికెళ్లిన వరుణ్‌ను చూసి- వినయంగా నమస్కారం చేసి-ఓ కాగితం అందించింది పనిమనిషి-

అందుకు చదివాడు వరుణ్ -

"సారీ వరుణ్-

రేపు సెంట్రల్ మినిస్టర్ ఇక్కడికొస్తున్నాడు - ఆ ఏర్పాట్ల విషయం మాట్లాడటానికి అర్జంటుగా రమ్మని డి.ఐ.జి. నుంచి ఫోనొచ్చింది - ఓ గంటలో వస్తాను - వెయిట్ చేయి - సింధూరి" ఇంగ్లీషులో రాసున్న ఆ ఉత్తరాన్ని చదివి-నిట్టూర్చాడు వరుణ్.

"కూర్చోండి బాబూ"

పనిమనిషి వినయంగా అంది -

ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు -

సింధూరి ఏడు గంటలకు వస్తుందని తన్సితో చెప్పాడు వరుణ్-

ఆమె ఆరు గంటలకు రమ్మని అపాయిట్‌మెంట్ ఇచ్చింది -

సరిగ్గా ఆరుగంటలకు వచ్చారిద్దరూ-ఇప్పుడు ఈ అవాంతరం- పనిమనిషి టిఫిన్ తీసుకెట్టింది-

"ఇప్పుడివన్నీ ఎందుకు?" అన్నాడు వ

"అమ్మగారు ఇయ్యమన్నారు బా చెప్పింది పనిమనిషి-

టిఫిన్‌చేసి-కూల్‌డ్రింక్స్ తాగి టీపాయిదున్న మేగజైన్స్‌తో కాలక్షేపం చేశారిద్దరు

ఏడూపది నిముషాలకు వచ్చింది సింధూ

"సారీ వరుణ్-ఎక్స్‌ట్రీమ్లీ సారీ" అంటూ సటగా సోఫాలో కూర్చుంటూ.

తులసి వినయంగా నమస్కరించింది.

"ఏం తులసీ బావున్నావా?" నవ్వు అంది సింధూరి-

ఆమె ముఖంలో అలసట స్పష్టంగా స్తోంది-

రెండు క్షణాలనంతరం-

వరుణ్ విషయమంతా వివరంగా చెప్పాడు

ఆసక్తిగా విని-అభినందన పూర్వకంగా సిని చూస్తూ-

"వెల్ తులసీ-నీలాంటి వాళ్లుండబట్టే దేశంలో న్యాయవ్యవస్థ ఇంకా బతికుంది-అదీ ప్రాబ్లమ్" అంది.

"థాంక్స్" తలదించుకుని - అంది తు

కొన్ని క్షణాలు ఆలోచించి-

"గోపాల్‌వర్మ అసాధ్యుడు-వాడికీ విష తెలీకుండా జాగ్రత్తపడాలి - రేపు తులసి కో ఈ విషయం చెప్పేంతవరకూ చాలా జా ఉండాలి మనం- ఏందుకైనా మంచిది-నల కానిస్టేబుల్స్‌ను మీ ఇంటికి పంపిస్తాను"

"ఎందుకు మేడమ్-పదిమంది కాని ల్స్‌తో సమానం హరిశ్చంద్రుడుగారుం చాలు" అన్నాడు వరుణ్ నవ్వుతూ.

పెద్దగా నవ్వింది సింధూరి -

"యస్ ఆ విషయం మర్చిపోయాను-అ ఇరవైమంది పోలీసుల్తో సమానమైన న్యాస్-అది చాలు" అంది అతని కళ్ల చూస్తూ-

(ఇంకా వుం

ఈ సీరియల్‌ను సమర్పిస్తున్నవారు అమృతాంజన్ లిమిటెడ్ Sponsered By AMRUTANJAN LTD

మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

మార్కాపురం, జనవరి 21:(నవవార్త): ఫిబ్రవరి నెలలో రానున్న మహాశివరాత్రి సందర్భంగా మార్కాపురం పెద్ద డోర్నాల త్రివురాంతకం ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి అధికార్లు నిర్ణయించారు. శుక్రవారం మార్కాపురం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సమావేశానికి ఆర్.డి.ఓ. శ్రీ సి. రాజమోహన్‌రావు అధ్యక్షత వహించారు.

ప్రతి ఏడాది మార్కాపురం పెద్ద డోర్నాల ప్రాంతాల్లో ప్రత్యేక ప్రాంతాలలో యాత్రికులకు మహాశివరాత్రి ప్రత్యేక ఏర్పాట్లు జరిగేవని, ఈ ఏడాది త్రివురాంతకంలో కూడా తగు ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి మహాశివరాత్రి పండుగ నిర్వహణ కమిటీ నిర్ణయించిందని ఆర్.డి.హో. వెల్లడించారు.

మార్కాపురం నుండి శ్రీశైలానికి మాహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా మరో అయిదు బస్సులు నడపనున్నట్లు ఆయన చెప్పారు.

పెద్దడోర్నాల జంక్షన్ వద్ద కాకుండా శ్రీశైలం నుండి గుంటూరు వెళ్లే బస్సులు పారెస్టు చెక్‌పోస్టు వద్ద, శ్రీశైలం నుండి కర్నూలు వెళ్లే బస్సులు గ్రామానికి అర కిలోమీటరు దూరంలో వుంచాలని తీర్మానించారు.

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 11, 12, 13 వ తేదీలలో మార్కాపురం, డోర్నాల, త్రివురాంతకంలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరుగకుండా చూడాలని నిర్ణయించారు. పెద్దడోర్నాలలో శ్రీశైలంవెళ్లే ప్రయాణికులు సౌకర్యార్థం 50 తాత్కాలిక లెట్రిన్లు, మగవారికి ప్రత్యేకంగాను స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని పెద్దడోర్నాలలో వైద్యాధికారి లేనందున వెంటనే డాక్టర్ని నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖవారు ఈ కార్యక్రమాలను వారి సిబ్బంది నిర్వహించాలని కోరారు.

'దేశంలో ఉగ్రవాదం పెరిగిపోతోంది'

కర్లపాలెం, జనవరి 21 : దేశంలో నానాటికీ ఉగ్రవాదం పెరిగిపోతోందని బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చరిత్ర విభాగం అధ్యక్షుడు శ్రీ ఎం. రామకృష్ణారావు ఆందోళన వెలిబుచ్చారు. కర్లపాలెం మండలం బుద్ధాం రామకృష్ణ కల్చరల్ అసోసియేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు కళాభారతి ఉపాధ్యక్షుడు శ్రీ పెనుమత్స శ్రీరామరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుందిర్తి వెంకటన రసదాసు పాల్‌యాజి (శ్రీరామశరణ్) మాట్లాడుతూ మతాలు వేరైనప్పటికీ సిద్ధాంతాలు ఒకటేనని కొన్ని అరాచక శక్తులు ప్రేరణకు లోనుకావద్దని ఉద్బోధించారు. తొలుత రామకృష్ణ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మంతెన రంగరాజు స్వాగతం పలికారు. అసోసియేషన్ అధ్వర్యంలో ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బుద్ధాం ప్రెసిడెంట్ శ్రీ పెనుమత్స అచ్యుతరామరాజు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం రసర్షురి, పొన్నూరువారు గొంగళిపురుగు, రోజూ వస్తున్న మనిషి నాటికలు ప్రదర్శించారు. ఈ సభలో కె.వి.ఆర్. అండ్ కె.వి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కూషంపూడి రామరాజు, కర్లపాలెం రోటరీ క్లబ్ కోశాధికారి శ్రీ కొమ్మూరి మురళీ కృష్ణమూర్తి, రామకృష్ణ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మంతెన సూర్యనారాయణరాజు, శ్రీ మంతెన శివరామరాజు, శ్రీ ఎం. సత్యనారాయణరాజు తదితరులు ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ రంగరాజు వందన సమర్పణ చేశారు.



మాజీ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారివి ముఖ్యు[illegible] శ్రీ జనార్దనరెడ్డి నెల్లూరులో ఆదివారంనాడు వారి నివాసగృహంలో కలసి ముచ్చటిస్తున్న దృశ్యం.

సినిమా

నీలిమ ఆర్ట్ ఫిలింస్ 'కార్తీకమాసం'లో కనక.

లక్ష్మీకాంత్ సమర్పణలో నీలిమ ఆర్ట్ ఫిలింస్ "కార్తీకమాసం"

గతంలో దేవీపూజ, దేవీ వ్రతం వంటి భక్తిరస చిత్రాలను పి.ఆర్. సోమసుందర్ దర్శకత్వంలో నిర్మించిన శతదినోత్సవాల సంస్థ నీలిమ ఆర్ట్ ఫిలింస్ వారు యీసారి అదే దర్శకునితో నిర్మించిన మరో భక్తిరస ప్రధాన చిత్రం "కార్తీకమాసం" 'సంగీత జ్ఞాని' ఇళయరాజా సంగీత దర్శకత్వంలో యీ చిత్రంలోని నాలుగు పాటలను ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, చిత్ర, నాగూర్‌బాబు, వాణీ జయరాం గానం చేయగా ఇటీవల అరవింద్ కంప్యూటర్ థియేటర్‌లో రికార్డు చేశారు.

యీ చిత్రంలో ప్రత్యేకంగా పేర్కొనతగిన అంశం ఏనుగు చేసిన ఫైట్సు, ముఖ్యంగా ఏనుగు పిల్లలతో కలసి కళ్లగంతలాట ఆడటం, వేగంగా వస్తున్న లారీని ఆపి దాని క్రింద పడబోతున్న పసిబిడ్డని రక్షించటం, హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమ లేఖలు అందించటమే కాకుండా, వారితో కలసి నృత్యం చేయటం లాంటి మరి కొన్ని సన్నివేశాలతో పాటు, కడుపుబ్బ నవ్వించే హాస్య సన్నివేశాలు కూడా ఏనుగు 'రాము' చేత సమర్థవంతంగా చేయించినట్లు చిత్ర సమర్పకులు లక్ష్మీకాంత్ తెలియజేశారు. ఇంతే కాకుండా అమ్మవారు సింహం, వందలాది పాములు రూపాయిలతో వచ్చి తన భక్తులను రక్షించే దృశ్యాలు చూస్తే ఒళ్లు పులకరించిపోయి మనకు తెలియకుండానే ఆ దుర్గమ్మతల్లికి నమస్కరించేంత అద్భుతంగా చిత్రీకరించారు దర్శకులు సోమసుందర్.

త్వరలో విడుదలయ్యే 'కార్తీకమాసం' చిత్రంలో రవిబాబు, విమల్‌రాజ్, కనక, దీప, సరళతో పాటు ఏనుగు రాము, సింహం, పాములు నటించాయి. లక్ష్మీకాంత్ సమర్పిస్తున్న యీ చిత్రానికి రచన వసంతకుమార్, సంగీతం ఇళయరాజా, ఎడిటింగ్ నరశింహారావు, నిర్వహణ నాగండ్ల శివనారాయణ, నిర్మాత వి. వెంకట్రావు దర్శకత్వం పి.ఆర్. సోమసుందర్.

ప్రజలకి అంతుబట్టని చట్టాలు

గుంటూరు, జనవరి 21 (నవవార్త): రవాణాశాఖాధికారులు విచ్చలవిడిగా అమాయకుల వాహనాలు తనిఖీలు జరిపి, అపరాధ రుసుములు, జరిమానాలు వసూలుచేస్తున్నారు. కాని నేటికీ ఏడాదిగా అమలులోవున్న వాహన చట్టం, రవాణాశాఖ నియమ నిబంధనలు ప్రజలెవరికి అంతుబట్టకుండావున్నాయి. లైసెన్స్, రిజిస్ట్రేషన్ తదితర కాగితాలులేని అనేక భారీవాహనాలు విచ్చలవిడిగా తిరుగుతున్నా పట్టించుకొనే నాథుడులేడు.

రోడ్డుపన్నులు, చలానా రుసుములు, మార్పుచెందిన అన్నిరకాల దర్శాలు, వివరాలు వారి కార్యాలయాలలోనే లభించుటలేదు. చెక్‌పోస్టులు, ఆర్.టి.ఓ. కార్యాలయం, ఇన్‌స్పెక్టర్‌ల కార్యాలయాలు వేరే ప్రాంతాల్లో వుండటంవలన, నవవృద్ధా, అధిక వ్యయం అవుతుంది. బ్యాంక్‌లలో రు.50 లోపు చలానాలు నిరాకరించటంవలన విసిగి యిబ్బందిపడుతున్నారు. ఆర్.సి. కాలు, లైసెన్స్ పుస్తకాల్లు, మెటీరీయల్లు సరఫరాలేకపోగా, ఆఫీస్ స్టేషన్లు కూడా ప్రజలు భరించాల్సి వస్తున్నదని అరోపణలున్నాయి.

తగిన సౌకర్యాలు కల్పించి ఎంతోకాలంగా కోరుతున్నా అతిగతి

చినారి స్వర్ణచోరులు!

పెడకూరపాడు, జనవరి 21 : స్థానిక యస్.బి. శ్రీ జి. శ్రీనివాసరావు రాత్రిపూట గస్తీ తిరిగే సమయంలో స్థానిక పాత సినిమాహాలువద్ద ఇద్దరు పిల్లలు తచ్చాడుతూ కనిపించారు. అనుమానంపై ఆ ఇద్దరు పిల్లలను పోలీసుస్టేషన్‌కు తీసుకొనివెళ్లి బయపెట్టగా, వారిరువురు "మాది బీపోరు రాష్ట్రం అని మేము బంగారానికి మెరుగుపెట్టే వాటినుడి కొంత బంగారంను సత్కరిస్తామని, షుమారు 20 మంది యీ వృత్తిపై బీపోరునుండి వచ్చి తలా ఒక దిక్కుకు వెళ్లామని, గుంటూరులో మకాం వేసి చుట్టూ గ్రామాలు తిరుగుతున్నామని" చెప్పారు.

బంగారంను మెరుగుపెడతామని రసాయనంతో కరిగించి ఆ వస్తువుల నుండి కొంత బంగారంను సత్కరిస్తామని చెప్పారు. ఆ ఇరువురు యువకులలో అరుణకుమార్ (10)ది దియూ గ్రామమని, దిలీప్‌కుమార్ (9)ది దియూ గ్రామమని తెలిపారు.

వారిచ్చిన అడ్రాక్ ప్రకారం యస్. ఐ. గుంటూరుకెళ్లి వారి మకాము లన్నీ తిరిగి చూచారని అక్కడ ఎవరూ లేనందున, వీరిరువు మీద ఎవరు పిర్యాదు యివ్వనందున ఆ ఇద్దరిని స్థానిక యం.ఆర్.ఓ.వద్ద హాజరుపెట్టగా, యం.ఆర్.ఓ. బాండు తీసుకొని వదిలి వేసినట్టు తెలిసింది.

2 కాసుల బంగారం గొలుసుమండి మెరుగుపెట్టే రసాయనిక ద్రావకంద్వారా సుమారు డెయ్యి రూపాయల విలువచేసే బంగారాన్ని తస్కరిస్తామని ఆ ఇరువురు చెప్పారు. కొంతమంది మా బ్యాచ్‌లో వారు ప్రకాశంజిల్లా వెళ్లారని, కొంద మంది గుంటూరు చుట్టూ గ్రామాల్లో తిరుగుతున్నారని తాము యీ గ్రామం వచ్చినట్టు ఆ చిన్నారి దొరులు చెప్పారు. ఆ యువకులకు నెలకు రు. 200 జీతం ఇస్తారని చెప్పారు. అంతా ఒకే వయస్సువారమని, గుంటూరు బస్సుస్టాండు ఎదురుగల లాడ్జిలో వున్నామని, నెల్లూరు బస్సుస్టాండువద్ద ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నామని ఆ చిన్నారులు చెప్పారు. 2, 3 రోజుల కొక పర్యాయం తమ యజమానిని కలుస్తామని కూడా చెప్పారు.

యుద్ధంతో క్షీణించిన శాంతి

విజయవాడ, జనవరి 21: రక్తపాతం లేకుండా స్వాతంత్ర్యాన్ని పొందిన భారతదేశంలోను, ప్రపంచదేశాల్లోనూ అశాంతి, హింసాప్రవృత్తి పెరిగిపోయింది. గల్ఫ్‌లో యుద్ధంతో మరింతగా క్షీణించిందని గాంధీపర్వత సంస్థ అధ్యక్షుడు శ్రీ మూర్తిరాజు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.

ఈ పరిస్థితుల్లో శాంతి, ఐక్యతల కొరకు గాంధీ మార్గాన్ని అనుసరించడమే శరణ్యమని శ్రీ మూర్తిరాజు శనివారంనాడు 41వ డివిజనులోని పాఠశాలల్లో జరిగిన సభలో అన్నారు.

పెద్దవారిచే త్రాగుడు మాన్పించడానికి పిల్లలు సత్యాగ్రహం చేయాలని ప్రబోధించారు. గాంధీపర్వత సంస్థ అభివృద్ధి తలకొక రూపాయి విరాళం ఇచ్చేందుకు తల్లిదండ్రులను కోరటానికి పిల్లలను ప్రబోధించాడు.

ఈ యాత్రలో కార్పొరేటర్ శ్రీ బుర్రి సామ్యూల్, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చింతగుంట బాబ్జీ, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ చింతగుంట ప్రకాశరావు, శ్రీ నూతి రాధాకృష్ణయ్య, శ్రీమతి సయ్యద్ అబీదా పరికూటి జయమ్మ ఆర్. బాబ్జీ, ఎం. సురేష్‌కుమార్, శ్రీ ఎస్. ఎస్. ఎన్. మూర్తి, శ్రీ కొత్తపల్లి పాన్మంత్రావ్ మాట్లాడారు.

సాయంత్రం జరిగిన సభకు పి.సి.సి. కోశాధికారి శ్రీ జి.ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

మోచర్లకి సన్మానం

సహకార కేంద్ర వ్యవసాయ బ్యాంక్ న్యాయశాఖాధిపతి శ్రీ వె సీతారామాంజనేయులు ఎదవీ వి సందర్భంగా శ్రీ ఆర్. ఎస్. వల్ల అధ్యక్షతన సన్మానసభ జ

సభలో రీజనల్ ఆఫీసర్ మండవ శ్రీరామమూర్తి, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ బి. చెన్నయ్య కిశోర్‌కుమార్ శ్రీ ఆంజనేయులు 35 ఏళ్ళుగా బ్యాంక్ అభివృద్ధికి అవిరళకృషిని ప్రశంసించారు.

ప్లీనరీ సమావేశాలు

ఫిబ్రవరి 1, 2, 3 తే జైపూర్‌లో బి.జె.పి. ప్లీనరీ సమావేశాలు జరుగుతాయని, గుంటూరుజిల్లా 100మందికైగా వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీమారెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

ఈ సమావేశాల్లోనే శ్రీ మనోహర్‌జోషి అధ్యక్షునిగా వదిలేతలు స్వీకరిస్తారన్నారు.

బ్యాంకులో డబ్బులేదు

కర్లపాలెం, జనవరి 21 (న : బాపట్ల స్టేట్ బ్యాంక్‌లో కరెంట్ ఎక్కౌంటులో జమ డబ్బులు అవసరానికి వెళ్లితే వారు వెంటనే చెల్లించుటలేదని తాలూకా రైస్‌మిల్లర్లు సంఘ అధ్యక్షుడు శ్రీ కె.వి. సుబ్బారావు ఆరోపించారు. బ్యాంకు ఖజనాలో డబ్బు లేనందున మిల్లర్లకు, వర్తకులకు నాలుగైదురోజులుగా సమస్యగా అవుతోందని ఆయన చెప్పారు.

గృహనిర్మాణానికిముహూర్తం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిప్రభుత్వం రద్దుచేసిన 70 వేల బలహీనవర్గాల గృహనిర్మాణ పథకంలో నుంచి 11వేల 248 గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని తిరిగి కొనసాగించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది.

కార్మిక ఉపాధికల్పన- గృహనిర్మాణశాఖా మంత్రి శ్రీ పి.జనార్దన్‌రెడ్డి ఇవాళ సచివాలయంలో మాట్లాడుతూ పైవిషయాన్ని తెలిపారు. శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన గృహనిర్మాణ పథకాలను పరిశీలించేందుకు నియమించిన కేబినెట్ సబ్‌కమిటీకి ఆయా జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ గృహనిర్మాణాలను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసికున్నదని ఆయన తెలిపారు.

1989 నవంబర్‌లో తుపాను తాకిడికి గురైన నెల్లూరు, ప్రకాశంజిల్లాలలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు మంజూరుచేసిన 22వేల ఇళ్ళను, గత ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి మంజూరుచేసి 5వేల ఇళ్ళను కూడా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.

జనార్దన్ రెడ్డి ప్రకటన

గత నాల్గవతేదీన ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డి బలహీనవర్గాల గృహనిర్మాణపథకం అమలుగూర్చి సమీక్షా సమావేశం జరిపారనీ, ఈ సందర్భంగా రు.9.18 కోట్లు విడుదల చేశారని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు ఇదివరలో శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం రు.9.60కోట్లు మంజూరుచేసిందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడాది డీడీ కార్మికులకు లక్షవేల ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

పట్టణప్రాంతాల్లో 40వేల ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గ్రామీణ, పట్టణప్రాంతాల్లో ఇప్పటివరకు కేవలం 3వేల ఇళ్ళు మాత్రమే పూర్తయినాయని ఆయన పేర్కొన్నారు.

నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో ఈ ఏడాది నాటికి 20వేల ఇళ్ళ నిర్మాణం కావడతామని కూడా ఆయన పేర్కొన్నారు.

1990-91లో గ్రామీణప్రాంతాల్లో ఒకలక్ష 27వేల 622 ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, పట్టణప్రాంతాల్లో 40వేల ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గ్రామీణ, పట్టణప్రాంతాల్లో ఇప్పటివరకు కేవలం 3వేల ఇళ్ళు మాత్రమే పూర్తయినాయని ఆయన పేర్కొన్నారు.

గత నాల్గవతేదీన ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డి బలహీనవర్గాల గృహనిర్మాణపథకం అమలుగూర్చి సమీక్షా సమావేశం జరిపారనీ, ఈ సందర్భంగా రు.9.18 కోట్లు విడుదల చేశారని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు ఇదివరలో శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం రు.9.60కోట్లు మంజూరుచేసిందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడాది డీడీ కార్మికులకు లక్షవేల ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

20 సూత్రాల కార్యక్రమం అమలుకమిటీ ఛైర్మన్‌గా సచివాలయంలో పదవీస్వీకారం చేస్తున్న శ్రీ రాయపాటి సాంబశివరావు.

బి.జె.పి. కొత్తకార్యవర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు వెంకయ్యనాయుడు మంగళవారం నాడు విడుదల చేశారు. నేడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా పాతవారైన పి.వి. వల పతిరావు, బండారు దత్తాత్రేయ, పి. వేణుగోపాల్‌రెడ్డి లను నియమించినట్లు తెలిపారు.

కార్యదర్శులుగా యువకులకి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఒంగోలుకి చెందిన బత్తిన నరసింహారావు, హైదరాబాద్‌కి చెందిన శ్రీమతి ఎ. శమంతకరెడ్డి, నల్గొండకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా సాంబమూర్తిలను నియమించారు. కోశాధికారిగా మాజీ ఎం.ఎల్.ఎ. ఇంద్రసేనారెడ్డి ఎంపికయ్యారు. కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా పాతికమందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా పన్నెండుమందిని ఏర్పాటు చేశారు.

భారతీయ జనతాపార్టీ అనుబంధసంస్థ అయిన కిసాన్ మోర్చాకి అధ్యక్షుడుగా వరంగల్‌కి చెందిన మాజీ ఎం.పి.సి. జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంకి చెందిన డి.కోటేశ్వరరావు నియమితులయ్యారు.

దళితమోర్చా అధ్యక్షులుగా ఎం. సుందర్‌రావు, ప్రధానకార్యదర్శిగా నగర మున్సిపల్ కార్పొరేటర్ కె. లక్ష్మణ్ ఉంటారు.

మహిళామోర్చా అధ్యక్షురాలిగా తిరుపతికి చెందిన శ్రీమతి కె. శాంతారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నగరానికి చెందిన కె. రజిత ఎంపికయ్యారు.

భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడిగా సి. అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సి. నర్సింహారెడ్డి నియమితులయ్యారు.

బి.జె.పి. మైనారిటీ విభాగానికిగానూ నల్గొండకి చెందిన పాషాఖాన్‌ని నియమించారు. అలాగే సాంస్కృతిక విభాగానికి తెనాలికి చెందిన టి.కామాచార్యులు ఎంపికయ్యారు.

భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులు నెలలో 15 రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి పార్టీని పటిష్టం చేస్తారని వెంకయ్యనాయుడు తెలిపారు.

ఫిబ్రవరి 11వ తేదీ నుండి జూన్ 15వ తేదీ దాకా పార్టీ జనచైతన్య కార్యక్రమం చేపట్టనుందని ఈ కార్యక్రమంలో భాగంగా 'జనసందేశం' అనే పార్టీ పత్రికను నడపదలిచినట్లు ఆయన తెలిపారు. జనచైతన్య కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభలు, కరపత్రాలు, కౌన్సెల్‌ల ద్వారా పార్టీ ఆశయాలను ప్రజలకు వివరిస్తామని వెంకయ్యనాయుడు తెలిపారు.

గల్ఫ్‌లో యుద్ధం సంభవించిన దృష్ట్యా వర్తకులు నిత్యావసర వస్తువుల ధరలను వివరీతంగా పెంచారనీ ప్రభుత్వం వారిని అరికట్టడంలో విఫలమైందనీ వెంకయ్యనాయుడు ఆరోపిస్తూ కేవలం టీవీ ద్వారా ముఖ్యమంత్రి ప్రకటనలు గుప్పించడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిరసనగా ఈ నెల 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బి.జె.పి. ప్రదర్శనలను నిర్వహిస్తుందనీ, నగరంలో సచివాలయం ముందూ, జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాలముందూ ఈ ప్రదర్శనలు నిర్వహిస్తామనీ ఆయన తెలిపారు.

రాయపాటి పదవీస్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

ఇరవై సూత్రాల ఆర్థిక పథకం అమలు కమిటీకి ఛైర్మన్‌గా శ్రీ రాయపాటి సాంబశివరావు ఇవాళ పదవీబాధ్యతలు స్వీకరించారు. శ్రీ సాంబశివరావును ఈ సందర్భంగా పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ సాంబశివరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇరవై సూత్రాల ఆర్థిక పథకం అమలుకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

ఐ.సి.ఒ. అత్యవసర సమావేశం

టెహరాన్, జనవరి 22:

గల్ఫ్ యుద్ధపరిస్థితిని గురించి చర్చించేందుకు ఇస్లామిక్ కాన్ఫరెన్స్ ఆర్గనైజేషన్ (ఐ.సి.ఒ.) అత్యవసర సమావేశాన్ని జరపాలని ఇరాన్ కోరగా, అందుకు 10దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయని ఇరాన్ విదేశాంగమంత్రి అలీఅక్బర్ వెలాయతి చెప్పారు.

ఇరాక్ విషయంలో టర్కీ అవలంబిస్తున్న వైఖరి గురించి ప్రస్తావిస్తూ ఆయన కువైట్‌ను ఆక్రమించినప్పుడు ఇరాక్‌ను వ్యతిరేకించినట్లుగానే ఇరాక్‌పై ఎటువంటిదాడి జరిపినా టర్కీని ఇరాన్ వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పారు. ఇరాక్‌పై అమెరికా దాడిచేయడంవల్ల కూడా ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి పరిధిలో ఉంటున్న మనకు దాడులు జరపడం సమంజసంకాదని ఆయన అన్నారు.

"పాలస్తీనా ప్రజలకు మేము మద్దతు నిస్తున్నాము. ఈ విషయంలో ఇజ్రాయిల్‌పై ఎటువంటి దాడికైనా మేము సహాయమందిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

పోలీసులు అరెస్టు చేసిన శ్యామల విడుదలకు డిమాండ్

హైదరాబాద్, జనవరి 22:

ప్రగతిశీల మహిళాసంస్థ సభ్యురాలు శ్యామలని కోహిర్ మండలం బాదంపేట గ్రామంలో జహీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారనీ, ఆమెను తక్షణం విడుదల చేయాలనీ ఆ సంస్థ కన్వీనర్ విమల ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో స్త్రీల సమస్యలమీద శ్యామల మచుకుగా పనిచేసే కార్యకర్త అని విమల పేర్కొన్నారు.

అక్కడ ప్రజలకు చంద్రకళగా సుపరిచితురాలని ఆమె తెలిపారు. పోలీసులు శ్యామలని సాయుధ సర్వీస్లెట్ విభాగంలో పనిచేసే వ్యక్తిగా ముద్రవేశారని విమల ఆరోపించారు.

పోలీసులు వారెంట్ లేకుండా అరెస్ట్‌చేసి చిత్రహింసలు పెడుతున్నారనీ, ఆమెను తక్షణం విడుదల చేయవలసిందిగా విమల డిమాండ్ చేశారు.

ఆర్టీసీబస్సులసంఖ్యతగ్గదు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

గల్ఫ్ యుద్ధం కారణంగా ఇంధన సంక్షోభం కారణంగా రాష్ట్రంలోని ఏ రూట్లలోకూడ బస్సుల సంఖ్యను తగ్గించే ప్రసక్తిలేదనీ, కేంద్రం నుంచి అనుమతి రాగానే ఇక్కడ గల్ఫ్‌సర్ చార్జ్‌ని ఎత్తివేస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ వెన్నెత్స సాంబశివరాజు తెలిపారు.

సచివాలయంలో ఇవాళ పత్రికా ప్రతినిధులతో శ్రీ సాంబశివరాజు మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు. బస్సుల సంఖ్య తగ్గించమనికూడ కేంద్రం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి 2000 బస్సులను నడుపుతామని శ్రీ సాంబశివరాజు పేర్కొన్నారు.

ఎనిమిదవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలోని సుమారు 5 వేల రెవెన్యూ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఇది ఇలావుండగా జంటనగరాల్లో వంద కొత్త సిటీ బస్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామనీ, ఇది వరలో 50 బస్సులను ప్రవేశపెట్టామనీ, మిగతా 50 బస్సుల్ని ఈ ఏడాదిలోగా ప్రవేశపెడ్తామనీ, ఇందులో 25 డబుల్ డెక్కర్ బస్సులున్నాయని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో 95 శాతం బస్సులు జాతీయమైనాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 167 బస్ డిపోలు వున్నాయనీ, కొత్తగా బాపట్ల, తణుకు, శ్రీశైలం, మైదుకూరు, ఇబ్రహీంపట్నం, సాహెబ్‌నగర్, నాగోల్, గచ్చిబౌలి, భింగల్‌లలో బస్ డిపోల నిర్మాణం కొనసాగుతున్నదని మంత్రి తెలిపారు.

కాంగ్రెస్‌కార్యకర్త కాల్చివేత

చండీఘర్, జనవరి 22:

పంజాబ్‌లో సోమవారంరాత్రి ఒక కాంగ్రెస్(ఐ) కార్యకర్తతోసహా అయిదుగురు మరణించారు.

రోపార్ జిల్లాలోని ఖరార్‌వద్ద కాంగ్రెస్ (ఐ) కార్యకర్త డాక్టర్ దేశ్‌పాల్‌సింగ్‌ను ఉగ్రవాదులు కాల్చిచంపారు.

మరో సంఘటనలో ఉగ్రవాదులు అమృత్‌సర్ జిల్లాలోని వల్లా గ్రామంలో ప్రీతమ్ సింగ్ అనే వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి కాల్పులు జరపగా, అతను, అతని కుమారుడు బల్కార్‌సింగ్ మరణించారు.

ఎడాపెడా నష్టపోతున్న చెరుకురైతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

చెరకురైతులకు పన్ను రాయితీలకు సంబంధించి బాగారెడ్డికమిటీ సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించినప్పటికీ ఇంతవరకూ అందుకు తగిన ఆదేశాలను జారీచేయలేదని శాసనసభ్యుడు వలస రైతాంగం విపరీతంగా నష్టపోతున్నదని రాష్ట్ర తెలుగురైతు కన్వీనర్ శ్రీ యడ్లపాటి వెంకట్రావు, జనతాదళ్ నాయకులు శ్రీ సి. నర్సిరెడ్డి విమర్శించారు.

నేడిక్కడ తెలుగుదేశం శాసనసభాపక్షం కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికాప్రతినిధుల సమావేశంలో వారు ప్రసంగిస్తూ రాష్ట్రంలో యాజమాన్యాల నిర్లక్ష్యధోరణులవల్ల చెరకు ఫ్యాక్టరీల పనితీరు సంతృప్తికరంగా సాగడంలేదని ఇది ఒక వైపు చెరకురైతులను ఇబ్బందులపాల్జేస్తూవుండగా మరోవైపు చెరకు ఉత్పత్తులతో లాభాలు ఆర్జిస్తోన్న ప్రభుత్వం రైతుల గిట్టుబాటు ధరలను గురించి పట్టించుకోకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో వ్యవసాయం నిమిత్తం కోత అమలుచేస్తూ కేవలం 13 గంటలపాటే విద్యుత్తు సరఫరా చేస్తుండడంవలన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందనీ మరోవైపు 'డీజిల్' కొరత ఏర్పడడంతో సంబంధిత ప్రతికూలప్రభావం పడేట్లుగా వుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పంట పూర్తిగా నష్టమయ్యే ప్రమాదముందనీ అందువల్ల ఇతర అవసరాలను మరుంచి విద్యుత్తును వ్యవసాయరంగానికి అధికంగా కేటాయించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అలాగే రైతులకు పరపతి సౌకర్యాలు మెరుగుపరచేందుకై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

దాడిచేస్తే టర్కీ ఎదురుదాడి

అంకారా, జనవరి 22:

ఇరాక్ తన దేశంపై దాడి చేయబోదని తాను నమ్ముతున్నానని టర్కీ ప్రధాని ఇల్దిరిమ్ అక్‌బులత్ అన్నారు. అయితే ఇరాక్ దాడి చేస్తే మాత్రం ఎదురుదాడి తప్పదని ఆయన హెచ్చరించారు.

ఒక వార్తాసంస్థ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఇరాక్ దాడి చేస్తే టర్కీ ఎదురుదాడి చేయటం తప్పదుకాబట్టి తన దేశంపై జరిగే ఎటువంటి దాడివల్ల తాము విచారం చెందటంలేదని పేర్కొన్నారు.

"టర్కీపై దాడి చేయడం వల్ల ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ఎటువంటి రాజకీయ, సైనిక ప్రయోజనాలను పొందలేదు. అందువలన అటువంటి దాడి ఏమీ జరగబోదని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు.

రక్షణ కోసం మేము సరిహద్దు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశాము. అంతమాత్రాన ఇరాక్‌పై దాడి చేస్తామని అనుకోవడం పొరపాటు" అని ఆయన స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా ఇస్తాన్ బాల్‌వద్ద నాటో నిర్వహణ కేంద్రంలో బాంబు పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో అయిదు అంతస్తుల భవనం బాగా దెబ్బతింది. అయితే ఎవరూ గాయపడలేదు. ఒక ప్రభుత్వ వ్యతిరేక కమ్యూనిస్టు సంస్థ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. నాటో సభ్యదేశమయిన టర్కీ గల్ఫ్‌యుద్ధంలో పాల్గొనడాన్ని ఆ సంస్థ వ్యతిరేకిస్తోంది. ఇరాక్‌పై అమెరికా టర్కీ స్థావరం నుంచి బాంబులను ప్రయోగించిన విషయం తెలిసిందే.

ఇరాకీలకు వీసాలురద్దు

బాన్, జనవరి 22:

ఇరాక్ దేశీయులకు వీసాలు ఇవ్వడాన్ని జర్మనీ నిలిపివేసింది. గ్రేట్ బ్రిటన్ కూడా గతవారం ఇరాకీల ప్రవేశాన్ని నిషేధించింది. అయితే ఇతర అరబ్ దేశీయులకు చాలా జాగ్రత్తగా పరిశీలించిన తరువాత అత్యవసర పరిస్థితుల లోనే వారికి వీసాలివ్వడం జరుగుతుందని జర్మనీ అధికారులు చెప్పారు.

సభలు-సమావేశాలు
ఎల్.బి.నగరు

మున్సిపల్ వార్డు ఆఫీసు వద్ద సా. 4 గం. నేతాజీ సుభాస్ చంద్రబోసు 94వ జన్మదినోత్సవం శ్రీ నాదెండ్ల భాస్కర రావు, శ్రీ సుధీర్‌కుమార్ ప్రభృతులు పాల్గొంటారు.

జాతీయ మహిళాక్రీడోత్సవాలు

ఏంజిలాలిన్సీకి స్వర్ణపతకం

హైదరాబాద్, జనవరి 22:

ఇక్కడ జరుగుతున్న 15వ జాతీయ మహిళాక్రీడోత్సవాల హైజంప్ పోటీలో తమిళనాడుకు చెందిన నేషనల్ హైజంప్ ఛాంపియన్ ఏంజిలాలిన్సీ స్వర్ణపతకం చేజిక్కించుకొన్నది. లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన హైజంప్‌పోటీలో లిన్సీ 1.68 మీటర్ల ఎత్తును అధిగమించింది. తమిళనాడు క్రీడాకారిణి జెస్సీ నెబాస్టియన్ రజతపతకాన్ని, కర్నాటకానికి చెందిన అనితా మన్నడెన్ కాంస్యపతకాన్ని గెలుపొందారు. జావెలిన్ త్రో పోటీలో స్వర్ణపతకాన్ని పుష్పాఎక్కా (బిహార్), రజతపతకాన్ని సుష్మాబెహరా (ఒరిస్సా), కాంస్యపతకాన్ని బి.ఎ.భగీరథ (కర్నాటక) గెలుచుకొన్నారు.

టెన్నిస్‌పోటీలో పంజాబ్‌జట్టు 2-0 స్కోరుతో మహారాష్ట్రను, ఉత్తరప్రదేశ్ జట్టు 2-0 స్కోరుతో గుజరాత్‌ను ఓడించాయి.

హాకీపోటీలో బిహార్‌జట్టు 7-0గోలుల తేడాతో తమిళనాడును, పంజాబ్‌జట్టు 14-0 గోలుల తేడాతో మధ్యప్రదేశ్‌ను, కేరళ జట్టు 3-1 గోలులతేడాతో జమ్ముకాశ్మీర్‌జట్టును ఓడించగా, ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా జట్ల మధ్య పోటీ "డ్రా"గా ముగిసింది.

వండిబీటర్ల పరుగుపోటీలో కర్నాటకకు చెందిన ఇ.ఓ.శైల స్వర్ణపతకాన్ని గెలుచుకొన్నది.

ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణం

ఆంధ్రప్రదేశ్‌జట్టు బాడ్మింటన్‌పోటీల ఫైనల్స్‌లో 2-0 తేడాతో పంజాబ్ జట్టును ఓడించి రాష్ట్ర జట్టుకు తొలి స్వర్ణపతకాన్ని అందించింది. ఫైనల్స్‌పోటీలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి పి.వి.లక్ష్మి 11-0, 11-0 స్కోరుతో సప్నను, రెండవ సింగిల్స్‌లో జి.విజయ (ఆంధ్రప్రదేశ్) 11-1, 11-4 స్కోరుతో యోగిత (పంజాబ్)ను ఓడించి ఆంధ్రప్రదేశ్‌జట్టుకు స్వర్ణపతకాన్ని సాధించారు. అంతకుముందు సెమీఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌జట్టు 2-0 తేడాతో కర్నాటకజట్టును, పంజాబ్ జట్టు 2-1 తేడాతో పశ్చిమబెంగాల్ జట్టును ఓడించాయి.

ఊపిరిపీల్చుకుంటున్న ఇజ్రాయిల్

టెల్‌అవీవ్, జనవరి 22:

ఇజ్రాయిల్ రాజధాని టెల్‌అవీవ్, హైఫాలలో ప్రజలు ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నారు. అందరూ ఎవరి పనులకు వారు హాజరుకావలసిందిగా సైన్యం ఆదేశించింది. ఇరాక్ ఇజ్రాయిల్‌పై రెండురోజులు క్షిపణులతో దాడిచేయడంతో అందరూ ఎవరి ఇళ్లలో వారు ఉండిపోయారు. టెల్‌అవీవ్, హైఫాలలో అమలులోవున్న కర్ఫ్యూ ఇప్పుడు ఎత్తివేయవచ్చునని భావిస్తున్నారు. మిగిలినప్రాంతాలలో కర్ఫ్యూ సోమవారమే పూర్తిగా తొలగించారు. అయినప్పటికీ ప్రజలలో ఇరాకీ మళ్లీ దాడి చేయగలదన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు మాత్రం మూసేఉంటాయని అధికారవర్గాలు ప్రకటించాయి.

శిక్షణ

MAMS/DAMS/LIMS/RMP
డాక్టర్ల శిక్షణా వివరాలకు రెండు రూపాయల స్టాంపులుపంపండి.I.M.M.W.S
Near old Bus Stand,
Chilakaluripet-522 616.

ఎన్నికలబ్యాలెట్లు తొలగింపునకు నిరసనగా ప్రదర్శన చేస్తున్న సచివాలయసిబ్బంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన

జి.ఓ.ఆర్.నం.690,సాగునీరులయకట్టులభివృద్ధి(సాసీ.5) డిపార్టుమెంట్ తేది:2-6-90

దిగువషెడ్యూలులో ఉదహరించబడిన భూమి మహబూబ్‌నగర్‌జిల్లా మాడ్గుల మండలం దొడ్లపాడు గ్రామంలో ఉన్నటువంటి ప్రజోపయోగ కార్యములకు అనగా పెర్కొలేషన్ చెరువు 1923 భూసేకరణ చట్టం క్రింద సవరించబడ్డ యావన్మందికి తెలియచేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఇందు నిమిత్తం రెవిన్యూ డివిజనల్ అధికారి మహబూబ్‌నగర్‌గారిని వారి సిబ్బందిని, సదరు చట్టం సెక్షన్ 4(1)లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుకొనుటకు అధికారమిచ్చియున్నారు.

చట్టములోని 17వ సెక్షన్ 4వ ఉపసెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ నిబంధనలు దీనికి వర్తించవని ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా:మహబూబ్‌నగర్ మండలము:మాడ్గుల గ్రామము:దొడ్లపాడు

స.నం.భూమి	పట్టాదారుని అనుభవదారునిపేరు	భూమివిస్తీర్ణం సాగులేకబీడు ఎ-గు
53 ఖుష్కి/ఇనాం	చంద్రయ్య తండ్రి నర్సయ్య	0-24
54 ఖుష్కి/ఇనాం	కె.లింగయ్య	4-35
		మొత్తం5-19

సం.కె.మాధవరావు,
ప్రభుత్వముఖ్యకార్యదర్శి.

తెలుగునమూనారంRo.No.17-265/MNR/AdI/C1/90.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటన

గవర్నమెంటు మెమో నెం.359/సా.సీ.5-290 డిపార్టుమెంట్ తేది:2-6-90

ఆంధ్రప్రదేశ్ భూసేకరణచట్టం 6వ సెక్షన్ ప్రకారం ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన భూములు విస్తీర్ణం హె.లో ప్రజాప్రయోజనమునకై పెర్కొలేషన్ చెరువు నిర్మాణంనకు కావలసియున్నదని భూసేకరణచట్టం 6వ సెక్షన్ క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇందుమూలంగా రూఢీగా ప్రకటించడమైనది.

సదరుచట్టంయొక్క 3వ మరియు 7వ సెక్షన్ క్రింద రెవిన్యూ డివిజనల్ అధికారి మహబూబ్‌నగర్‌వారిని కలెక్టర్ వారి విధులను నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు నియమించినారు. సదరు చట్టం యొక్క 17వ సెక్షన్‌లోని సబ్ సెక్షన్ (1) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారు సదరు చట్టం యొక్క 9(1) సెక్షన్ నందు ఉదహరించిన నోటీసు ప్రచురించిన తేది నుండి 15 రోజుల తర్వాత సదరు భూములను స్వాధీనపరచుకొనవచ్చునని ఆదేశించినారు.

సదరు భూముల యొక్క నమూనా పటము రెవెన్యూ డివిజనల్ అధికారి, మహబూబ్‌నగర్‌వారి కార్యాలయంనందు పనివేళలయందు ఎప్పుడైనను పరిశీలనకు నిమిత్తం ఉంచడమైనది.

షెడ్యూలు

జిల్లా:మహబూబ్‌నగర్ మండలము:మాడ్గుల గ్రామము:దొడ్లపాడు

స.నం.భూమి	పట్టాదారునిపేరు అనుభవదారునిపేరు	భూమివిస్తీర్ణం ఎ-గు
53 ఖుష్కి/ఇనాం	చంద్రయ్య తండ్రి నర్సయ్య	0-24
54 ఖుష్కి/ఇనాం	కె.లింగయ్య	4-35
		మొత్తం5-19

సం.కె.మాధవరావు,
ప్రభుత్వముఖ్యకార్యదర్శి.

తెలుగు నమూనారంRo.No.17-265/MNR/AdI/C1/90.

దినఫలం

బుధవారం
23-1-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రమోద నామ సం. మాఘ మాసం, శు. సప్తమి : బుధవారం

1991వ సంవత్సరము జనవరి 23, బుధవారం, బుధ : శు. సప్తమి : వ. 8-34, అశ్విని : రా. 2-46, వర్జ్యం : రా. 10-54 మొదలు 12-27 వరకు.

1991వ సంవత్సరము జనవరి 24, గురువారం, గురు: శు. అష్టమి: ఉ. 7-02, నవమి: తె. 5-01, భరణి: రా. 1-30, వర్జ్యం: వ. 11-52 మొదలు 1-23 వరకు.

మేషం : సభాగౌరవం, వృత్తియందు పెంపు. సుఖానందం, వ్యాపారానుకూల్యత. ప్రాతిపదికలకు, పంపిణీదారులకు వర్కవని అవకాశాలు.

వృషభం : అభిమానులున్నారు. సభాగౌరవమున్నది. వృత్తియందు పెంపు చేకూరుట గమనింపదగిన అంశం. సుఖశాంతులు, ఆరోగ్యరిత్యా అనుకూలం.

మిధునం : విద్యావేత్తలవలన మేలున్నది. ధనలబ్ధి, వాహనానుకూలత, కొందరు విదేశాలకు వెళ్లగల అవకాశాలున్నాయి, గ్రహించండి.

కర్కాటకం : సభాగౌరవమున్నది. ప్రతి విషయంలో ధారవతో కొంత పెంపు చేకూర్చుకొంటారు. రాజకీయంగా అనుకూలం.

సింహం : విద్యావేత్తల, ధనవంతుల, పరిచితులవలన మేలు చేకూరుట నిశ్చయం. పది మందిలో పేరు ప్రతిష్టలు కానున్నవి. సుఖశాంతులు, ఆదాయ పెంపు.

కన్య : స్థితియందు పెంపు కనిపిస్తుంది. సభాగౌరవమున్నది. అయిన వారి సంబంధాన్నిగూర్చిన చర్చలు, ఆరోగ్యమందు పెంపు చేకూరుతుంది.

తుల : గ్రహించండి. ఉత్తముల స్నేహం అనుకూలదాయకం. ఆస్తిపాస్తుల విషయంలో చర్చలుంటాయి. కొందరకు సాహిత్యపరంగామేలు.

వృశ్చికం : శుభదాయకం. వాహనం సంపాదింపచూస్తారు. వృత్తియందు పెంపు చేకూరుట నిశ్చయం, అయిన వారి సంబంధం నిశ్చయింపబడుతుంది.

ధనుస్సు : శుభదాయకం, కృషిలోపంలేకుంటే అన్నిరంగాలలో మేలున్నది. ఇబ్బందులు వచ్చినా త్వరలో సమసిపోతాయి, కళారంగానుభవం మాస్తారు.

మకరం : ఒకానొక గృహ వ్యవహారంలో మనస్తాపంతో గడుచువలసిరావచ్చు, ఆయుర్దాయ విషయంగా యిబ్బందులురావచ్చు. కొందరకు వాహనసౌకర్యం.

కుంభం : నూతనమిత్రులు చేరుతారు, కొందరు నూతన వ్యాపారం జరుపవలెనని ఉవ్విళ్లూరుతారు. ఆరోగ్య భంగంరాకుండా చూసుకోండి.

మీనం : ఆదాయమున్నది. వస్తువాహన సేకరణకు కొందరకు అవకాశం. నూతన మిత్రసంపద. స్థితియందు కొందరకు నష్టవకాశాలు, రాజకీయంగా నష్టవకాశాలు.

-విద్యాన్ కోటనృత్యరంగయ్యశాస్త్రి

టి. వి.
23-1-91
బుధవారం

ఉ. 7.00 ఉదయంప్రసారాలు
9.00 టెలిస్కూల్
మ. 1.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
2.00 హిందీవార్తలు
3.00 ఆంగ్లంలో వార్తలు
4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 5.35 బాలమందిరం- 'మాతృవదనం' పాటలు
6.00 కన్నడకార్యక్రమం
6.30 తరుణీతరుణం స్త్రీలకార్యక్రమం
7.00 స్పాన్సర్డ్‌సీరియల్
7.30 వార్తలు
7.45 జాబులు-జవాబులు
8.05 చిత్రహార్

జాతీయకార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 సంబంధ్-సీరియల్
9.30 దిన్యూస్
9.50 కరెంట్‌

ఒరులేయని యొరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా. వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

ప్రపంచాభిప్రాయ సూచీ

ఐదు రోజులుగా సాగుతున్న గల్ఫ్ యుద్ధంలో ఎవరు లాభపడ్డారో, ఎవరు నష్టపోయారో చెప్పడం అంత తేలికకాదు.

భౌతికమైన నష్టాలు మాత్రమే యుద్ధ ఫలితాలను ప్రతిబింబింపజాలవు. ప్రపంచాభిప్రాయం ఎటు మొగ్గుతున్నదనేది కూడా యుద్ధంలో ప్రత్యర్థులకు స్థానాన్నీ, మైనస్సూ అవుతుంది. యుద్ధం మొదలైన క్షణానికి ఇప్పటికీ ప్రపంచాభిప్రాయ సూచీలో తేడా కొట్టవచ్చినట్టు కానవస్తున్నది. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని తమ వెంట కడకంటా నడిపించుకొని వెళ్లడం అమెరికాకు, దాని జట్టు ధార్లకూ కష్టతరమేనని రూఢి అవుతున్నది. యుద్ధ పరిధి 'కువైట్ కబళింపు' ను దాటి ఇతరేతర అనేకానేక కీలకాంశాలకు విస్తరించుకుంటున్నది. సద్దామ్ హుస్సేన్ కంటె ప్రమాదకరమైన దురహంకార, దురాక్రమణదారుగా అమెరికా విరసనకు గురయే ప్రమాదం కానవస్తున్నది. ఇంతకు ముందు అనేక సార్లు పేర్కొన్నట్టు యుద్ధం కొనసాగే కొద్దీ అమెరికా నైతిక బలాన్ని కోల్పోయే అవకాశాలు పెరుగుతాయి. ఇది ఈ ఐదు రోజుల యుద్ధంలోనే నిర్ద్వంద్వంగా రుజువు అయింది.

కువైట్ నుంచి ఇరాక్ వైదొలగవలసిందే. కాని అందుకోసం సద్దాంపై ఇంతగా విరుచుకుపడవలసిన పనిలేదు. అమెరికా ఇంత పెద్దఎత్తున అరబ్ ఎడారులలో సైనిక వీరవిహారం చేయవలసిన అవసరం లేదు. ఇరాక్‌ను దారికి రప్పించడం, కంటె ముఖ్యమైన స్వార్థ ప్రయోజనాల కోసమే జార్జి బుష్ ఈ ఎడారి తుపాను సృష్టించాడనే అభిప్రాయం నెమ్మది నెమ్మదిగా బలపడుతున్నది. ఇందుకు ఆయన ఐక్యరాజ్యసమితిని అనువైన ఆయుధంగా చేసుకొన్నాడనే భావన గట్టిపడుతున్నది.

ప్రచ్ఛన్నయుద్ధ శకం ముగిసిన తర్వాత అంతర్జాతీయ మొనగాడి తనం ఒక్క అమెరికాకే సొంతమైపోయింది. ఈ విషయం భద్రతా సమితిలో భేషుగ్గా రుజువయింది. కువైట్ నుంచి ఇరాక్ వైదొలగడానికి తుది గడువు పెడుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని సోవియట్ యూనియన్‌గాని, చైనాగాని ప్రశ్నించకపోవడంలోనే అది తేటతెల్లమయింది. సోవియట్ అధినేత గోర్బచెవ్ చేజేతులా సృష్టించుకొన్న ఆంతరంగిక సంక్షోభంలో రోజురోజుకూ మరింతగా కూరుకుపోయూ ఉన్నాడు. బాల్టిక్ రిపబ్లిక్స్ స్వాతంత్ర్య కాంక్షకు అడ్డుకట్ట వేయలేక అవుడు గరుస్తూ ఉన్నాడు. లిథువేనియాలో చెలరేగిన అశాంతి గోర్బచెవ్ మెడకు ఉచ్చులా బిగుసుకుంటున్నది. పాశ్చాత్య ప్రపంచం కరుణా కటాక్షాలమీద ఆధారపడి ఉన్నాడాయన. ఈ పరిస్థితులలో గల్ఫ్‌లో అమెరికా పోలీసు పాత్రను ప్రశ్నించే గుండె ధైర్యం ఆయనకు లేదు. చైనా పాలకులు కూడా పెట్టుదారీ పెత్తందార్లు కాదలచుకున్నారు. గనుక అమెరికాను నిలవేసే సాహసం చేయలేకపోయారు. ఈ పరిణామం ప్రపంచంపై అమెరికా ఏకధ్రువాధిపత్యాన్ని నొప్పివరుస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్‌లో ఇరాక్ పోటమి అమెరికా అధిపత్య, అహంకారాలను ఇనుమడింపజేస్తుంది. అది ప్రపంచ దేశాలకు ప్రాణ సంకటమే అవుతుంది. సోవియట్ యూనియన్ అమెరికాతో ప్రాబల్యం కోసం పోటీ పడినంత కాలం పాశ్చాత్య సంపన్న దేశాల నర్పతోముఖ దోపిడీ నుంచి, దౌర్జన్యం నుంచి నిరుపేద తృతీయ ప్రపంచ దేశాలను కాపాడే రక్షకురాలి పాత్రను శ్లాఘనీయంగా నిర్వహించింది. ఇప్పుడీ దిక్కు కరవయింది.

ప్రపంచానికి ప్రాణావసరమైన పెట్రోల్ నిక్షేపాలపై పట్టుకోసమే ఇరాక్‌తో అమెరికా లడాయికి దిగిందనేది నొప్పివ్రణం. కువైట్ కబళింపు అమెరికాకు అత్యంత అనువుగా దొరికిన ఒక సాకు మాత్రమే. ఒక విధంగా చూస్తే కువైట్ ద్వారా అమెరికా కారుచౌకగా పెట్రోల్ సరఫరాలను పొందుతూ వచ్చింది. ఆ విధంగా సాటి పెట్రోల్ ఉత్పత్తి దేశాల ప్రయోజనాలను దెబ్బతీసి కువైట్ ఇరాక్‌ను కప్పించింది. అయితే ఇరాక్ నియంత సద్దాం నకల అంతర్జాతీయ మర్యాదలకు తిలోదకాలిచ్చి కువైట్‌పై ఒంటికాలుమీద లేచి దండెత్తడం, దానిని అతి క్రూరంగా కబళించడం ప్రపంచ ప్రజల నైతిక దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ఇరాక్ నీతిమాలిన పనికి, అమానుష దుర్మార్గానికి పాల్పడిందనే అభిప్రాయం ప్రపంచం ఎల్లెడలా చోటుచేసుకున్నది. దానిని ఆసరా చేసుకొని అమెరికా అత్యంత సంపన్నమైన, పెట్రోల్ సిరిసంపదమైన పశ్చిమాసియాపై అప్రతిహత ఆధిపత్యం కోసం క్షణం ఆలస్యం చేయకుండా దండెత్తింది. ఈ దండయాత్రలో సద్దామ్ హుస్సేన్ నేలకరిచి జార్జిబుష్ జయపతాకను ఎగురవేస్తే బడుగుదేశాల ఆర్థిక వ్యవస్థలను అమెరికా, దాని కూటస్థదేశాలు మరింతగా దోచుకుంటాయి. ఇరాక్ వంటి దేశాల నుంచి ఇంతకు క్రితంవరకూ మనవంటి వర్ధమాన దేశాలకు లభిస్తూ వచ్చిన పెట్రోల్ సరఫరాలు గాని, అక్కడి ఉద్యోగాలు, ఉపాధులలో మనవారికి లభిస్తూ వచ్చిన పెద్దవాటాగాని ఇక ముందు లభించవు. ప్రపంచ మంతా అమెరికా దయార్థ్ర దృక్కులకోసం మరింతగా అర్రులు చాచవలసిన పరిస్థితి తల ఎత్తుతుంది. ఇప్పటికే దాని పాదాంక్రాంతమై ఉన్న అంతర్జాతీయ వేదికలు, ఆర్థిక సహాయ సంస్థలు ఇనుమిక్కిలిగా దాని జేబులో బొమ్మలు అవుతాయి. ఇది ప్రపంచ దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు కనీవినీ ఎరుగని విమోతమే అవుతుంది. జగతి అంతా అమెరికా దురహంకార ధ్వజం కింద బిక్కుబిక్కున బతకవలసి వస్తుంది. ఇప్పటి ఈ యుద్ధంలో ఎవరు ఏ పక్షం వహించదలచుకున్నా ముందు ఈ వివత్తును గురించే ఆలోచించవలసి ఉంది. మానవాళికి ఈ మహాప్రళయం దాపురించకుండా ఉండాలంటే సద్దామ్ హుస్సేన్ వోటమి కంటె గల్ఫ్ ఎడారులలో అమెరికా చావుదెబ్బ తినడమే అభిలషణీయం. లేదా తక్షణమే యుద్ధ విరమణయినా కోరవలసి ఉంది.

భారతదేశానికి సంబంధించినంతవరకు అమెరికా ఎన్నడూ మన నేస్తం కాదు- కాజాలదు. ఇప్పటి ఈ గల్ఫ్ యుద్ధంలో కూడా అమెరికా కోరకముందే గల్ఫ్‌లో దాని సైన్యాలకు తోడుగా పాకిస్తాన్ తన బలగాలను పంపింది. అందుచేత అమెరికా ఎప్పుడూ పాకిస్తాన్ ప్రక్కన చేరేదేగాని మన దరికిరాదు. ఇది ఇటుండ నిచ్చి ఇరాక్ పెక్కు సందర్భాలలో ముఖ్యంగా కాశ్మీర్ వ్యవహారంలో మనకు అండ నిలిచింది. ఈ యుద్ధాన్ని మత దృష్టితో చూడడం కూడా మహాపరాధమే అవుతుంది. విశ్వమానవత్రేయస్సు దృష్టితో భావి జగత్కల్యాణ స్ఫూర్తితో యోచించవలసి ఉన్నది.

ఇంకా అందనిపండు-అందరికీ విద్య

స్వాతంత్ర్యానంతరం మనదేశంలో ప్రతి పదేళ్ళకూ జరుగుతూ వచ్చిన జనాభా లెక్కల ననుసరించి నిరక్షరాస్యుల సంఖ్య 1951లో 30 కోట్లు, 1961లో 33 కోట్లు, 1971లో 37 కోట్లు, 1981లో 40 కోట్లుగావుంది. అంటే ప్రతి 10 సంవత్సరాలకు నిరక్షరాస్యుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతూ వస్తున్నది. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలోనే నిరక్షరాస్యులు ఎక్కువ. మనకన్నా చిన్న దేశమైన క్యూబా నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించడం బట్టే మనమెంత వెనుకబడివున్నామో తెలుస్తూంది. యుద్ధము, దోపిడీలకు గురయి, అమెరికా ఆక్రమణలో అణగివున్న దక్షిణ కొరియాలాంటి చిన్న దేశం సైతం 97 శాతం అక్షరాస్యత సాధించింది.

మరో దశాబ్దంలో మనం 21వ శతాబ్దంలోనికి ప్రవేశించబోతున్నాం.21వ శతాబ్దపు సవాళ్ళను ఎదుర్కొని, మన విద్యార్థులు తమ జీవిత పథాన్ని మలచుకోవడానికీ, సాంఘిక, సామాజిక, సాంకేతిక మార్పులను ధైర్యంతో ఎదుర్కోవడానికి అవసరమైన విద్యను మనం అందించలేకపోతున్నాం. అంతేకాక అందరికీ విద్య అన్న మన ఆశయం మనలనే అపహాస్యం చేస్తున్నది. 6-14 సంవత్సరాలలోపుగల పిల్లలందరికీ అవసరమైన ప్రాథమిక విద్యావకాశాలు ఈ రోజుకీ ఏమూలనా కల్పించలేకపోయాం!

రాజ్యాంగం 45వ ఆర్టికల్‌లో "ఏది సంవత్సరాల గడువులోగా పిల్లలందరికీ 14 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేవరకు ఉచిత నిర్బంధ విద్యను ఏర్పాటు చేయాలి" అని ఏనాడో వ్రాసుకొన్నాం. అయితే ఆ ఏది సంవత్సరాలు పూర్తి అయ్యేనాటికి కనీసం 25 శాతం విజయంకూడా సాధించలేని తీవ్ర వైఫల్యానికి గురయ్యాం.

1950 నాటికే అన్ని రాష్ట్రాలలో నిర్బంధ ప్రాథమిక విద్య చట్టాలు చేయబడ్డాయి. కాని కొన్ని మౌలిక సమస్యల వల్ల ఏ రాష్ట్రంలోనూ వాటిని పూర్తిగా అమలు పరచలేకపోయాం. దీనిలోని సాధకబాధకాలను గుర్తించి ప్రాథమిక విద్యా వ్యాప్తి స్వచ్ఛందంగానే నిశ్చయించారు. కాని 1960 నాటికి ఈ స్వచ్ఛంద విద్య వల్ల సార్వజనీన విద్యాలక్ష్యం (బాల బాలికలందరిని పాఠశాలలో నమోదుచేసి వారు 14 సంవత్సరాలు పొందే వరకు సఫలీకృతంగా విద్య పూర్తి చేయించాలనేది) కూడా నెరవేరలేదు. తిరిగి 1960లో రాజ్యాంగం 45వ సూత్రాన్ని సవరించి ఉచిత ప్రాథమిక విద్య కాలపరిమితి 8 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలకు తగ్గించారు. అంటే వివిధ రాష్ట్రప్రభుత్వాలు 6-11 సంవత్సరముల మధ్య వయస్సు గల్గిన పిల్లలందరికీ ప్రాథమిక విద్యానవకాశాలు దీనివల్ల కల్పించారు. అయినా వైఫల్యమే మనకు శరణ్యము యింది.

1937 నాటి ఏ బల్, ఉడ్‌ల నివేదిక, 1944లోని సార్జంట్ నివేదిక, 1964-66 కోఠారీ కమీషన్, 1968 నాటి జాతీయ విద్యావిధానం పట్టం ప్రాథమిక విద్యయొక్క అవశ్యకతను గుర్తించి, అందుకు అవసరమైన ఎన్నో చట్టాల్ని చేయడం జరిగింది. కాని 6-14 సంవత్సరముల మధ్య వయస్సుగల పిల్లలందరినీ అక్షరాస్యులుగా చేయాలనే లక్ష్యం మాత్రం పగటికలగానే మిగిలింది.

అయితే 1990 సంవత్సరాన్ని "నిరక్షరాస్యతా నిర్మూలనా సంవత్సరం"గా ప్రకటించి "గ్రుడ్డికన్నా మెల్ల నయం" అన్న చందంగా నిరక్షరాస్యత నిర్మూలనలో కొంత పురోభివృద్ధిని పొందాం. ఈ సంవత్సరంలో కేరళలోని ఎర్నాకులం జిల్లా, కొట్టాయం పట్టణం నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించినవి.

1990 అక్టోబరు2, గాంధీజయంతి నాడు భారత జ్ఞాన విజ్ఞాన యాత్ర అధ్వర్యంలో నిర్వహింపబడిన అక్షరాస్యతా కార్యక్రమం ఈ ఉద్యమానికి మంచి ఊపిరినిచ్చింది. ఈ ఉద్యమంలో ఎందరో విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు, కళాకారులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ఈ నిరక్షరాస్యతా నిర్మూలనా యాగాన్ని జయప్రదం చేసారు. అంటే ఈ ఏడాదిలో దేశం యావత్తు దృష్టినీ నిరక్షరాస్యతా నిర్మూలన వేపు ఆకర్షించగలిగారు.

జస్టిస్ కృష్ణయ్యర్ అన్నట్లు "నిరక్షరాస్యతను నిర్మూలించడానికి మనం ప్రజలపై విశ్వాసం వుంచాలి. ప్రజల వద్దకు వెళ్ళాలి. వారిని కదిలించాలి. కదిలిన ప్రజలు ఉద్యమించిన ప్రజలు, అద్భుతాలను సాధించగలరు." అని ఇది నిరూపించింది. అయితే అందుకు అవసరమైన అనంతర చర్యలన్నింటినీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అకుంఠిత దీక్షతో నిర్వహిస్తూ అదొక పవిత్ర యజ్ఞంగా కొనసాగించాలి. పెద్దెత్తున ప్రచారం జరగాలి. 100కి 64 మంది చదువురానివారు వున్న దేశం ఏరంగంలోనూ అభివృద్ధి చెందడం సాధ్యపడదని మన అనుభవం చెబుతున్నది.

యు. జి. సి. చైర్మన్ శ్రీ యశ పాల్ శర్మ "ఒక సంవత్సరం విద్యార్థులకు చదువు లేకపోయినా ఫర్వాలేదు. ఉపాధ్యాయులు చదువు చెప్పకపోయినా ఫర్వాలేదు. ఒక జాతీయ ఉపద్రవ నివారణకు యావత్ప్రజానీకం కలిసి పని చేసినట్లు నిరక్షరాస్యతా నిర్మూలనకు జాతికి జాతి నడుం బిగించాలి" అన్నారు.

మన దేశంలో మధ్యలోనే చదువు మానేస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంటున్నది. వారిలో ముఖ్యంగా బాలురుకన్నా బాలికలే ఎక్కువ. పైగా చదువుతున్న పిల్లల చదువులుకూడా సరిగా సాగడంలేదు. అక్షరాస్యత లేటు పట్టణ ప్రాంతాలలో 57.4 శాతం వుంటే గ్రామీణ ప్రాంతాలలో 29.7 శాతం మాత్రమే. దీనికి కారణం గ్రామ ప్రాంతాల్లో సరైన విద్యాసౌకర్యాలు లేకపోవడం, చదువువల్ల వారిలో కుతూహలాన్ని పెంచలేకపోవడం.

మన దాష్ట్రం విషయానికి వస్తే అక్షరాస్యుల వారి సంఖ్య 29.72 శాతం మాత్రమే. ఇది జాతీయ సగటు కన్నా తక్కువ.

రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడానికి కానలసిన సాధన సంపత్తి, అదునాతన ప్రక్రియలు నూతన సాంకేతిక విజ్ఞాన ఫలితాలను సృజనాత్మక ప్రతిభతో జోడించి వినియోగంలోకి తేగల అంగబలాన్ని సమకూర్చుకోవాలి. లేకుండా ప్రాథమిక విద్యను నూటికి నూరుశాతం దేశంలోని ప్రజలందరికీ అందించడం దుస్సాధ్యం.

ఆరవపంచవర్ష ప్రణాళిక(1980-85) సార్వత్రిక ప్రాథమిక విద్యను కనీస అవసరాల కార్యక్రమంలో ఒక భాగంగా గుర్తించింది. కనీసం 82 శాతం మంది బడిపిల్లలకు ప్రాథమిక విద్యను అందించాలని ఆశ్యంగా పెట్టుకున్నది. అది సాధ్యపడలేదు. ఏడవ పంచవర్ష ప్రణాళికలో సుమారు 64 మిలియన్ల మందికి విద్యను అందించే లక్ష్యంగా నిర్ణయించి, వానిలో 28 మిలియన్ల మందికి పాఠశాలల ద్వారా విద్యనందించడం మిగిలిన 36 మిలియన్ల మందికి 'అనియత విద్య' బోధన జరిపించాలని అభిప్రాయపడింది. 1986 నూతన జాతీయ విద్యా విధానం కూడా నిరక్షరాస్య నిర్మూలనకు అనేక నూతన పదకాలను ప్రవేశపెట్టింది. ఒకో భవనంలో, కనీసం ఇద్దరేసి ఉపాధ్యాయులతో, అవసరమైన బోధనా సామాగ్రితో చదువు చెప్పడానికి ఉద్దేశించిన "నల్ల బల్ల" ఉద్యమం రూపు దిద్దబడింది. దానికి అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయడంలో జాప్యం జరిగి ఈ పథకం సక్రమంగా పనిచేయలేదు. 1990, మే 7న విద్యావిధానంపై కేంద్రప్రభుత్వం జరిపిన సమీక్షకూడా ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయాలని సంకల్పించింది.

-ఎ.వి. సత్యనారాయణ

ఉత్తరప్రదేశ్ పీడకల

1990లో ఉత్తరప్రదేశ్‌ను ఊపేసిన మత కలహాల మారణకాండ, రిజర్వేషన్ వ్యతిరేక హింసా అందోళనల పట్టిక ఇది

ఏప్రిల్ 19 - కాన్పూర్‌లో కలహాలు
ఏప్రిల్ 29 - అల్లాహాబాద్‌లో కలహాలు
మే 9 - శంకరాచార్య నేతృత్వపు సిమ్మట అల్లాహాబాద్
జూన్ 26 - ఆగ్రాలో కలహాలు
ఆగస్టు 3 - సుల్తాన్‌పూర్ హత్యాకాండ
ఆగస్టు 15 - రిజర్వేషన్ వ్యతిరేక హింస
అక్టో. 1 - కోనగంజ్, కలహాలు
అక్టో. 10 - బిజ్నౌర్ కలహాలు
అక్టో. 25 - అల్లాహాబాద్, వారణాసి, మీరట్‌లలో సైన్యం కవాతులు
అక్టో. 25 - పైజాబాద్‌లో కర్ఫ్యూ
అక్టో. 27 - పడాసగరాల్లో సైన్యం కవాత్
అక్టో. 29 - హింసా, మరణాలు, రాంపూర్‌లో 3గురు, లక్నోలో ఒకరి మృతి
అక్టో. 30 - అయోధ్యలో కనీసం 7గురు మృతి మరి 13 యు. పి. జిల్లాల్లో, విద్వేషాగ్నికి సమిధలనూ 7x 0 బలి
నవం. 1 - హింసామయమైన అల్లర్లు, 30 మంది మృతి, అలీగఢ్, బిజ్నౌర్‌లలో సైనిక కవాతులు
నవం. 2 - మస్జిద్ కరసేవ ప్రయత్నం, అయోధ్యలో 30 మంది, రాష్ట్రం ఇతర ప్రాంతాల్లో 31 మంది బలి
నవం. 5 - వివిధ హింసాయుత అల్లర్లలో 22మంది మరణం
నవం. 12 - మీరట్లో అల్లర్లు, 2 మృతి
డిసెం. 5 - ఇటావాలో అల్లర్లు
డిసెం. 7 - ఆలీగఢ్, కాన్పూర్‌లలో అల్లర్లు
డిసెం. 13 - వారణాసి, మీరట్‌లలో కర్ఫ్యూ, జబల్‌పూర్‌లో 11 మంది మృతి
డిసెం. 16 - జబల్‌పూర్‌లో గృహదాహాలల్లో 9 పిల్లలు చావు, ఆగ్రాలో 6 పోలీసులు సహా 9 మంది మృతి.

గ్యాస్ ఆధార విద్యుత్ అందివచ్చే ఫలమేనా?

విద్యుత్ కోత కారణంగా రాష్ట్రంలో కుంటుపడిన పారిశ్రామికీకరణను పెద్ద ఎత్తున పునరుద్ధరించేందుకు గాను తక్షణ ప్రాతిపదికపై గ్యాస్ ఆధార విద్యుత్ కేంద్రాల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఘనంగా సంకల్పించింది. హైదరాబాద్, ధర్మల్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పాదనకు ఎక్కువ కాలం పట్టే అవకాశాలున్నాయి. కనుకనే పరిశ్రమల తరలింపును ఆపేందుకు ఈ నిర్ణయం అవసరమయింది. ఈ నేపథ్యంలో మన రాష్ట్ర విద్యుత్ రంగం పరిస్థితిని సమీక్షించుకోడం అవసరం.

1987 నుంచి మన రాష్ట్రం విద్యుత్ కొరతను అతి తీవ్రంగా ఎదుర్కొంటున్నది. అత్యవసర సర్వీసులు మినహా అన్ని రంగాలు విద్యుత్ కొరతను తీవ్ర కష్ట నష్టాలను అవి భరిస్తున్నాయి. ఇక గృహస్తులమాట సరేసరి. రాష్ట్రంలో సరఫరా చేయగలిగే విద్యుత్‌కు, డిమాండుకు మధ్య దాదాపు 20 మిలియన్ యూనిట్ల అగాధం వుంది. హైటెన్షన్ వాడకం దారులనుంచి లోటెన్షన్ వాడకం దారుల వరకు కోత ప్రతి ఏడాది పరిపాటైపోయింది. ఈ విద్యుత్ కోత రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని, జాతీయోత్పత్తిని ఘోరంగా కుంటుపరుస్తున్నది. ఏటా పెరుగుతున్న అవసరాలకు సరిపడా విద్యుత్ స్థాపిత శక్తి పెరగలేదు. పెరగడానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలూ జరగనూలేదు.

1989-90లో విద్యుత్ రంగానికి కేటాయించిన రూ. 275 కోట్లను 1990-91 లో 4 36 కోట్లకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటన మాత్రం చేసింది.

గత అయిదేళ్లలోనూ విద్యుచ్ఛక్తి వినియోగం దాదాపు 85 శాతం పెరిగితే ఉత్పాదన శక్తి మాత్రం 50 శాతం దాటలేకపోయింది. దశాబ్దం క్రితమే థర్మల్ విద్యుత్ స్థాపకశక్తికోసం చేయవలసిన కనీస కృషి కూడా జరగకపోవడానికి కారణం అధికారుల నిరాసక్తత, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం అన్నిటికీ మించి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల శీతకన్ను అనే చెప్పాలి. జనాకర్షణ పథకాలకు వ్యయపరిచే ధనంలో పది శాతం దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించే పారిశ్రామికీకరణ విద్యుత్ ఉత్పత్తిపై వినియోగిస్తే ఈ దారిద్ర్యం వుండేదికాదు.

విద్యుత్ కోత మూలంగా ఏటా హైటెన్షన్ వాడకం దారులు దాదాపు 250 రోజుల వరకు కోతను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో వీరి సంఖ్య సుమారు 4 వేలు. ఈ ఏడాది అయితే జనవరి నుంచే వారు కష్టాలబారి పడ్డారు. మూడు దశాబ్దాల క్రితం మొత్తం విద్యుత్ ఉత్పాదనలో 70 శాతం వినియోగించుకున్న పరిశ్రమలు గత ఏడాది నాటికి 45 శాతం మాత్రమే వినియోగించుకోగలుగుతున్నాయి. మరో ప్రక్క పెరుగుతున్న వ్యవసాయ రంగానికి విద్యుత్ టారిఫ్‌లో భారీ రాయితీలు కల్పించిన నాటినుంచి విద్యుత్ వినియోగంలో ఈ రెండు రంగాలు పోటీపడే పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ రంగంలో విద్యుత్ ఎక్కువగా వృధా అవుతున్నదని కూడా పలువురి అభియోగం. అయినా రైతులు తమకు నష్టాలు వస్తున్నాయనే అంటున్నారు. మూడు దశాబ్దాల క్రితం వ్యవసాయ రంగం మొత్తం విద్యుత్ వినియోగంలో దాదాపు పదిశాతం వినియోగించుకుంటే ఇప్పుడిది 35 శాతం వరకు ఎదిగింది. మువ్వయి ఏళ్ల క్రితం రాష్ట్రంలో 17 వేల 968 పంపుసెట్‌లు వుండగా ఇప్పుడు సుమారు 9 లక్షల 50 వేలకు పెరిగింది, ఇంకా దుమ్ముకొట్టుకుంటున్న దరఖాస్తులు అనేకం.



మూడేళ్ల క్రితం పరిశ్రమలపై 60 శాతం కోత విధించిన ఫలితంగా అనేక యూనిట్లు నష్టాలు పాలయ్యాయి. కొన్ని మూతబడ్డాయి. లాభాలు తగ్గడమే కాదు, ఉపాధి కల్పనావకాశాలు కూడా క్షీణించాయి. ఉత్పత్తి తగ్గితే పన్నుల రాబడి సిరసించి ప్రభుత్వానికి, విద్యుత్ బోర్డుకు ఆదాయం తగ్గిపోతున్నది. అయినా ప్రతి ఏడాది కొత్తగా మరి కొన్ని పరిశ్రమలు ప్రారంభం అవుతూనే వున్నాయి.

పరిశ్రమలు, వ్యవసాయ రంగం మినహాయిస్తే మిగిలిన వారికి లోటెన్షన్ పరిశ్రమలు వాణిజ్య వర్గాలు, గృహావసరాలకు విద్యుత్ వినియోగదారులు ఈ రోజున విద్యుత్ శక్తితో రోజువారీ కార్యక్రమాలు, అవసరాలు అనేకం ముడిపెట్టబడివుంటున్నాయి. విద్యుత్ నిత్యావసర అత్యవసర అంశమయింది. గృహావసరాల విద్యుత్ సరఫరా తగ్గి అన్ని ప్రాంతాల ప్రజలు అష్ట కష్టాలు పడవలసివస్తున్నది.

రాష్ట్రం పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే విద్యుత్ ఉత్పాదన అవసరం ఎంతయినా వుంది. దాదాపు 1986 నుండి ఈ అంశంలో జరిగిన నిర్లక్ష్యం, బద్ధకం, ఆలోచనా రాహిత్యం క్షమార్హం కానివి. వీటిలో రాష్ట్రం భారీగానే నష్టపోయింది. రాష్ట్రంలో పుష్కలంగాగల సహజ వనరులను సద్వినియోగం చేయడానికి కృషిజరగలేదు.

మనకు గాలి, భూమి, నీరు-శక్తికి పెన్నిధులు బొగ్గు, చమురు, సౌరశక్తి,, పవనశక్తి, తరంగశక్తి, భూగర్భోష్ణం, జలోష్ణం, బయోగాస్‌లు మన నిత్య జీవితానికి సమీపంగా రాగలిగాయి. ఇవన్నీ విద్యుత్ ఉత్పాదనకు సహకరించేవే. పరమాణుశక్తి ఏమంత ఆరోగ్య ప్రదం కాదు.

ప్రకృతి సిద్ధంగా భూమిలో చేడిసీరు, ఆవిరి మరి కొన్ని రసాయన పదార్థాలు అధిక పీడనలో నిల్వలు వుంటాయి. తగినంత ఉష్ణోగ్రత, ఘనపరిమాణం వున్న ఆవిరిని ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే కృషి నాలుగు దశాబ్దాల క్రితమే ఇటలీలో ప్రారంభమయింది. ఏడాదికి 2 లక్షల 75 వేల కిలోవాట్ల శక్తి ఉత్పాదనతో మొదలై ఇప్పుడు ఏటా 2 వేల మిలియన్ల కె. డబ్ల్యు. హెచ్. శక్తి ఉత్పత్తికి గాను ఎదిగారు. న్యూజిలాండ్, బెల్జియం, కాంగో, మెక్సికో, ఐస్లాండ్, మొదలైన చాలా దేశాలలో భూగర్భోష్ణాన్ని ఉపయోగించుకుంటున్నారు. మనదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో ముఖ్యంగా మన రాష్ట్రంలో సహజవాయు నిక్షేపాలు పుష్కలంగా లభిస్తున్నాయి.

గుజరాత్‌లో కావన్ వద్ద రోజూ 2.25 మిలియను ఘనమీటర్ల సహజవాయువును సరఫరా చేస్తూ రూ. 50కోట్ల వ్యయంతో 600 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పారు. ఇదేవిధంగా రోజుకు 2.25 మిలియను ఘనమీటర్ల సహజవాయువుతో ఉత్తరప్రదేశ్‌లోని ఔరేయావద్ద మరో విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. బొంబాయిలో టాటాకంపెనీ సహజవాయువుతో విద్యుత్ కేంద్రాన్ని అద్వితీయంగా నిర్వహిస్తున్నది. మనదేశంలో ప్రముఖంగా బొంబాయి వద్ద నూనె సహజవాయు నిక్షేపాలే కాక, అస్సాం, ఆంధ్ర, తమిళనాడు, రాష్ట్రాలలో ముడి చమురు వాయు నిక్షేపాలు సమర్థవంతంగా వున్నాయి. దేశంలో 12 లక్షల మిలియను ఘనమీటర్ల వరకు సహజవాయు నిక్షేపాలున్నాయని అంచనాలైతే వేయగలిగాంగాని, ఈ నిక్షేపాలను వెలికితీసి సద్వినియోగం చేయడానికి చిత్తశుద్ధితో కృషిజరపలేదు.

(మిగతా రేపటి సంచికలో)

-శ్రీ వాసవ్య

క్లస్టర్ బాంబుల కాలయముడు

మృత్యువ్యాపారి 'కార్టో'

[illegible] వేటలో మారణాయుధాలు ఉత్పత్తిచేసి అమ్ముకుని అపారమైన సంపదలు పోగుచేసుకునే పారిశ్రామిక వేత్తలు మానవాళికి శత్రువులనే చెప్పాలి. దేశాలమధ్య శాంతి, స్నేహం, మానవ సౌభ్రాతృత్వం వీళ్ళకి ప్రధాన శత్రువులు శాంతిని చెరచేవాళ్ళూ, [illegible] పెంచేవాళ్ళూ, యుద్ధాలను ప్రేరేపించేవాళ్ళూ వీళ్ళకు [illegible]

[illegible] సర్వత్ర వర్జనమే! జగద్వినితమే!

[illegible] ఇరాక్ మీద దాడికి అమెరికా అధ్యక్షుణ్ణి నడిపిస్తు[illegible] ఇరాక్ అధ్యక్షుడికి సకల యుద్ధం సామగ్రిని సమకూర్చుతున్న [illegible] ఆయుధ వ్యాపారులూ, పారిశ్రామిక ప్రభువులే. శాంతియు[illegible] వాళ్ల కనుసన్నల్లో నడవాల్సినవే.

[illegible] సందేహం వీడకపోతే, దేశాధినేతలకూ ఆయుధోత్పత్తిదారులకూ సంబంధాలు చూడాలంటే, చిలీ వెళ్ళండి - శాంటియాగోలో [illegible] గారంతో ఇంటర్వ్యూ నరపాయించుకోండి. అక్కడి ఆయుధకర్మాగారంలో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌గారి [illegible] పూలవారాలు వేసి నిత్య పూజలందుకోడం కళ్ళారా [illegible]

[illegible] ఆయుధోత్పత్తిదారులూ, ఒక గల్ఫ్ దేశాధినేతలూ [illegible] నిమిటో?

[illegible] ఈ మిస్టరీని ఛేదించాలంటే కార్టో గత చరిత్రను [illegible]

-'జ'

గల్ఫ్ యుద్ధము-మన కర్తవ్యము

'గల్ఫ్‌లో ఇరాక్ సైనికులకు మద్దతుగా బహుళజాతుల దళాలకు వ్యతిరేకముగా పోరాడుతామని రెండు లక్షల మంది భారతీయులు ముందుకొచ్చారని' వార్త.

ఎండ్లతరబడి సద్దామ్ హుస్సేన్ ఉన్నతినమున్న భారతీయులు వానికొరకై యుద్ధము చేసి చచ్చుటకు సిద్ధపడుట న్యాయమే! కాదనను.

కాని భారత దేశ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా కువైట్‌కు పూర్తి మద్దతు తెలుపుతూ ఇరాక్ దురాక్రమణను ఖండించాలని కువైట్ భారతీయుల సంఘం భారత ప్రభుత్వాన్ని కోరిందని కూడా ఆ పత్రికలో వార్త ఉన్నది.

ప్రభుత్వ ప్రకటనలు అస్పష్టంగా వున్నాయని అనేక విషయాన్ని తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఉన్నాయని ఆ సంఘం అభిప్రాయపడింది.

భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చినది గాని భారత ప్రభుత్వమునకు స్వేచ్ఛలేదని, వారు దేశములోని మహమ్మదీయుల యొక్కయు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలోని మహమ్మదీయుల యొక్కయ